

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

బిజెపి మద్దతుతో పోర్ట్ బ్లెయిర్ కౌన్సిల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన సెల్వీకి అభినందనలు. టిడిపి-బిజెపి పొత్తుపై ప్రజలకు గల నమ్మకానికి, భవిష్యత్తు అభివృద్ధికి ఇది సంకేతం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# జనగణనతోనే బీసీలకు న్యాయం

- నారా లోకేష్ వెల్లడి

- కేంద్రంలోనూ బీసీలకు ప్రత్యేక శాఖ కోరతాం
- వైసీపీ తగ్గించిన రిజర్వేషన్‌లు పునరుద్ధరిస్తాం
- విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ పదవి కేటాయిస్తాం
- అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేస్తాం
- బీసీ సామాజిక వర్గ ప్రతినిధులకు లోకేష్ హామీ



బీసీ జనగణన తోనే వెనుకబడినతరగతులకు న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. అందుకోసం టిడిపి డిల్లీ స్థాయిలో పోరాడుతుందన్నారు. బిసిల. నిధులు, నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వంలోనూ ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని టిడిపి కోరుతుందని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా తంబళ్ళపల్లె నియోజకవర్గంలో మంగళవారం పాదయాత్ర కొనసాగింది. మద్దయ్యప్పగారిపల్లి న్యూ మల్బరీ నర్సరీ వద్ద బీసీ సామాజికవర్గ ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఎన్నికలముందు జగన్ బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి వారిని మోసగించారని లోకేష్ చెప్పారు. నిధులు. అధికారం లేని పదవులను బీసీలకు ఇచ్చి ముఖ్యమైన పదవులను జగన్ తన సొంత సామాజికవర్గానికి ఇచ్చుకున్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే నియోజకవర్గ స్థాయిలో ఉపకులాల వారీగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. బీసీలకు నిధులు, రుణాలు దామాషా ప్రకారం కేటాయిస్తామన్నారు. టిడిపి హయాంలో కురుబలు. రజకులకు ప్రాధాన్యత కల్పించినట్టు చెప్పారు. ఆదరణ పథకం ద్వారా వివిధ చేతివృత్తుల వారిని ఆదుకున్నామన్నారు. టిడిపి అధికరంలోకి రాగానే తిరుమలతో సహా దేవస్థానాలలో బట్టలు ఉతికే కాంట్రాక్ట్ పనులు రజకులకే కేటాయిస్తామని తెలిపారు. వైసీపీ నేతలు రజక సోదరి మునిరాజమ్మను

IVలో

# ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం

అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై టిడిఎల్‌పిలో చర్చ



రాష్ట్రంలో నెలకొని వున్న అస్తవ్యస్త పరిస్థితులు, ప్రజాసమస్యలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయిన నేపథ్యంలో ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం తెలుగుదేశం శాసనసభా పక్ష సమావేశం జరిగింది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు. అసెంబ్లీ సమావేశాలు కొద్దిరోజుల పాటే జరుగనున్నందున సమయం వృధా కాకుండా ముఖ్యమైన అంశాలపై అధికార పక్షాన్ని నిలదీయాలని సమావేశం లో నిర్ణయించారు. శాసనమండలి ఎమ్మెల్యే కోటాలో జరుగనున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్ధిని నిలిపినందున ఎన్నిక సందర్భంగా ఆమలు పరచాల్సిన వ్యూహంపై చంద్రబాబు ఎమ్మెల్యే లకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే అధికార పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎన్నికలలో 7 స్థానాలు గెలుచుకోలేమన్న భయం పట్టుకున్నదని సమావేశం అభిప్రాయ పడింది. పెరుగుతున్న నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, గురించి ప్రస్తావించాలని నిర్ణయించారు. గవర్నర్ ప్రసంగం లో లేకపోయినప్పటికీ మూడు రాజధానుల అంశం ప్రస్తావనకు వచ్చే అవకాశం వుందని అభిప్రాయపడ్డారు. ఆ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో వున్నందున ఆచితూచి మాట్లాడాలని నిర్ణయించారు. ప్రధానంగా వివేకా హత్య కేసు, దాని నేపథ్యంలో తలెత్తిన పరిణామాలు ప్రస్తావనకు వస్తె దీటుగా ఎదుర్కోవాలని సమావేశంలో

IVలో

## పోర్ట్ బ్లెయిర్ కౌన్సిల్‌లో టిడిపి జయకేతనం

- చైర్ పర్సన్‌గా సెల్వీ -



కేంద్ర పాలిత ప్రాంతమైన అండమాన్, నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ మున్సిపల్ కౌన్సిల్ చైర్ పర్సన్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన సెల్వీ ఎన్నికయ్యారు. ఈ కౌన్సిల్‌కు 6వ తేదీన ఎన్నికలు జరుగగా చైర్ పర్సన్ ఎన్నిక బుధవారం నిర్వహించారు. మొత్తం 24 మంది కౌన్సిలర్లకు గాను 14 మంది ఆమెను బలపరిచారు. ఈ ఎన్నికల్లో టిడిపి, బీజేపీ కలిసి పోటీ చేశాయి.



సక్సెస్, గ్రాండ్ సక్సెస్ గ్రాడ్యుయేట్ ఓటర్లను కూడా కొనగలమని మనపార్టీ నిరూపించింది!

# గవర్నర్ వ్యవస్థను అవమానించారు

- టిడిపి ఎమ్మెల్యేల ధ్వజం



గవర్నర్ కంటే ముఖ్యమంత్రే గొప్ప ఆనందం గవర్నర్ వ్యవస్థను అవమానించడం కాదా? జగన్ రైతుల్ని ఉద్ధరిస్తే దేశంలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం 3వ స్థానంలో ఎందుకుంటుంది? అప్పులకోసం జీడీపీని పెంచారు. 7 శాతం కూడా లేని జీడీపీని 14 శాతం వున్నట్టు చెప్పడం మోసం కాదా?

ఎన్నికల కమిషనర్ పట్ల హై కోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తుల పట్ల, గత గవర్నర్, ప్రస్తుత గవర్నర్ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగాన్ని అవహేళన చేయటమే.

IIIలో

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 42వ రోజు

## 14-03-2023

### గుట్టపాలెం, బి.కొత్తకోట మండలం, తంబళ్లపల్లి నియోజకవర్గం (అన్నమయ్య జిల్లా).

### ఒక్క ఛాన్సే చివరి చాన్స్ కాబోతోంది... సిద్ధంగా ఉండు జగన్మోహన్ రెడ్డీ!

ఈరోజు కంటేవారిపల్లి విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభించాను. మార్గమధ్యంలో పాములివారిపల్లికి చెందిన టమోటారైతు మామిడి రమణప్పను కలిసి సాదకబాధలు విన్నాను. ఎకరాకు రూ.1.60లక్షలు ఖర్చుపెట్టి టొమాటో సాగు చేస్తే..రూ.40 వేలు మాత్రమే రాబడి వచ్చింది. టమోటా ధర రోజురోజుకూ పడిపోతోంది. నకిలీ నారు, నకిలీ పురుగు మందుల వలన తీవ్రంగా నష్టపోతున్నాం. దళారీలు మమ్మల్ని దారుణంగా దోచుకుంటున్నారని ఆవేదన చెందారు. రవాణా ఖర్చు, మండీ బాడిగ, దించిన కూలీల ఖర్చు భారంగా మారాయి. జాక్ పాట్ భారం కూడా మేమే భరించాలి. వైసిపి ప్రభుత్వం వస్తే టొమాటో ప్రాసెసింగ్ పరిశ్రమ పెడతానని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదని వాపోయాడు. ఎన్నికల సమయంలో జగన్ అన్నదాతలకు గిట్టుబాటు ధర అన్నాడు. కెచప్ ఫ్యాక్టరీలన్నాడు. రూ.3వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి అన్నాడు. ఎన్నికల ఏరుదాటాక తెప్పతగలేసి అన్నదాతలను నట్టేట ముంచాడు. ఒక్క చాన్స్ మాయలోపడి రమణప్ప లాంటి కోట్లాది రైతులు మోసపోయారు. నీ నిజస్వరూపమేమిటో రాష్ట్రప్రజలందరికీ అర్థమైంది... ఒక్కచాన్సే చివరి చాన్స్ కాబోతోంది రెడీగా ఉండు జగన్మోసపురెడ్డీ!

పాదయాత్ర దారిలో గుట్టమీద ఎస్సీ కాలనీకి చెందిన ప్రేమ్ కుమార్ నన్ను కలిశారు. ఇటుకల తయారీలో భార్యాభర్తలిద్దరం కష్టపడితే రోజుకు రూ.800 కూలీ వస్తుంది. గతంలో ట్రక్కు మట్టి రూ.250 నుండి రూ.300 లోపు ఉండేది. ఇప్పుడు మట్టిమాఫియా వల్ల ధర విపరీతంగా పెరగడంతో కొన్నిసార్లు ఓనర్లు ఇటుకల తయారీ నిలిపివేస్తున్నారు. రేటు అధికంగా ఉండటంతో కొందరు బిల్డర్లు ఫ్లైయాష్ బ్రిక్స్, ఇతర ప్రత్యామ్నాయాలు వెదుక్కుంటున్నారు. దీనివల్ల ఇటుక అమ్ముడుపోక పని దొరక్కుండా పోతోందని వాపోయారు. కుమ్మరిపల్లికి చెందిన చంద్రగిరి నారాయణ మాట్లాడుతూ... ఉద్యోగాలు లేకపోవడంతో నా కొడుకు నగేష్ వాలంటీరుగా చేస్తున్నాడు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు రావడం లేదు. నేను రెండు ఆవులు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నా. పాల ధర కూడా అంతంతమాత్రంగానే ఉంది. లీటరు రూ.25కి మించి ధర ఇవ్వడంలేదు. పెద్దిరెడ్డి డైరీ వారు తమకే పాలుపోయాలని వత్తిడి తెస్తున్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో కోట్లాదిమంది రైతులు, కార్మికుల రెక్కల కష్టాన్ని జగన్, ఆయన సామంతరాజులు నిలువునా దోచుకుంటున్నారు. జనమంతా తిరగబడి పాపాలపుట్ట బద్దలయ్యేరోజు దగ్గర్లోనే ఉంది. అప్పుడు జగన్ రెడ్డి అండ్ కో ఈ రాష్ట్రాన్ని వదిలిపారిపోవడం ఖాయం. మద్దయ్యప్పగారిలో బిసి సోదరులతో సమావేశమయ్యాను. మత్స్యకార సంఘం నేత మాట్లాడుతూ జిఓ.217తో మాకు జీవనాధారమైన చెరువులు వైసిపినేతలు లాక్కుంటున్నారని వాపోయారు. వడ్డెర సంఘం నాయకుడు మాట్లాడుతూ.... టిడిపి హయాంలో కొత్తకోటలో వడ్డెర సంఘ భవనానికి స్థలం కేటాయించారు. వైసీపీ వచ్చాక ఆ స్థలాన్ని గుంజుకున్నారని ఆవేదన చెందాడు. భోజన విరామ స్థలంలో మహిళలతో సమావేశమయ్యాను. తంబళ్లపల్లికి చెందిన సర్వాజ్ అనే చెల్లి మాట్లాడుతూ.... పోలీసులు తప్పుడు కేసుపెట్టి నా భర్తను అరెస్టు చేసి కొట్టడం వల్ల ఆయన వికలాంగుడయ్యాడు.. వైసీపీ నాయకుల కారణంగా తమ బతుకు దుర్భరంగా మారిందని కన్నీరు పెట్టుకుంది కోసువారిపల్లికి చెందిన ఒక సోదరరి మాట్లాడుతూ... నా ఆరోగ్యం బాగానే ఉంది. కానీ నాకు మెంటల్ అని తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో వైసీపీ నాయకులు రాయించారు. నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పిచ్చిపిచ్చిగా పెంచిన వైసీపీ నాయకులకు పిచ్చిపట్టిందా? ప్రశ్నించే నాకు పిచ్చిపట్టిందా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడుతూ అడ్డగోలు నిర్ణయాలు తీసుకునే ముఖ్యమంత్రికి రాష్ట్రప్రజలంతా పిచ్చివాళ్లుగా కనపడుతున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఇవ్వబోయే షాక్ కు జగన్మోహన్ రెడ్డికి లండన్ మందులే కాదు... ప్రపంచంలో మరే ఇతరమందులు పనిచేయకపోవచ్చు.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం కి.మీ.
539.6 కి.మీ.

43వ రోజు షెడ్యూల్ (15-3-2023)

తంబళ్లపల్లి నియోజకవర్గం

ఉదయం

8.00: గుట్టపాలెం (నాయనిబావి పంచాయితీ) విడిది కేంద్రం నుండి పాదయాత్ర ప్రారంభం.

8.45: గట్టు గ్రామంలో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం.

10.30: కొండకిందపల్లిలో స్థానికులతో మాటామంతీ.

11.15: బుచ్చిరెడ్డిపల్లి క్రాస్ వద్ద ముస్లిం సామాజికవర్గీయులతో ముఖాముఖి.

12.15: బుచ్చిరెడ్డిపల్లి క్రాస్ వద్ద భోజన విరామం

1.15: భోజన విరామ స్థలంలో టమోటా రైతులతో సమావేశం.

సాయంత్రం

3.45: బి.కొత్తకోటలో స్థానికులతో మాటామంతీ.

4.05: బి.కొత్తకోట వాసులతో సమావేశం.

5.30: బి.కొత్తకోట ఇందిరమ్మకాలనీ విడిది కేంద్రంలో బస.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com
















# తంబళ్లపల్లి నియోజకవర్గంలో లోకేష్‌కు నీరాజనాలు!

**దారిపొడవునా సమస్యలు విన్నవించిన ప్రజలు - నేనున్నానని భరోసా ఇస్తూ ముందుకు సాగిన యువనేత**



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై పోరుసాగిస్తూ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 42వరోజు (మంగళవారం) తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఉత్సాహంగా ముందుకు సాగింది. దారిపొడవునా యువనేతకు మహిళలు హారతులిస్తూ నీరాజనాలు పలికారు. అడుగడుగునా యువత, విద్యార్థులు, వృద్ధులు, చిన్నపిల్లలు, కార్యకర్తలు



ఘనస్వాగతం పలికారు. కంటేవారిపల్లి విడిది కేంద్ర నుండి మంగళవారం ప్రారంభమైన యువగళం పాదయాత్ర మొగసాలమర్రి, కుమ్మరపల్లి, ఉలవలవాళ్లపల్లి, నాయినబావిపల్లి, గుట్టపాలెం మీదుగా విడిదికేంద్రానికి చేరుకుంది. మద్దయ్యప్పగారిపల్లిలోని న్యూమల్బరీ నర్సరీ వద్ద బీసీలు, మహిళలతో యువనేత ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన పాదయాత్రలో భాగంగా ఉలవాళ్లపల్లి టమోటా రైతులతో మాట్లాడి సాగులో పడుతున్న ఇబ్బందులు, గిట్టుబాటు ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. కుమ్మరపల్లిలో పాడి రైతులతో మాట్లాడి వారి సాదకబాధలు విన్నారు. అందరి సమస్యలను ఓపిగ్గా వింటున్న యువనేత లోకేష్ రాబోయేది చంద్రన్న నేతృత్వంలో ప్రజాప్రభుత్వమేనని, అందరికీ న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు.



**ఉద్యోగాలు లేకనే నా కొడుకు వాలంటీరుగా చేస్తున్నాడు!**
**-చంద్రగిరి ఆదినారాయణ, కుమ్మరపల్లి**

ఉద్యోగాలు లేకపోవడం వల్ల నా కొడుకు నాగేష్ వాలంటీరుగా చేస్తున్నాడు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు రావడం లేదు. నేను రెండు సీమఅవులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాం. పాల ధర కూడా అంతంతమాత్రంగానే ఉంది. లీటరు రూ.28 కంటే ఎక్కువ ధరకు కొనడం లేదు. 25 సెంట్లు పొలం కొని



దానిలో గడ్డి జొన్న నాటుకుని అవుల్ని మేపుకుంటున్నాం. సబ్సిడీలో గడ్డి, దాణా ఇస్తే బాగుంటుంది..కానీ అసలు ఎవరూ పట్టించుకోవడం లేదు. మమ్మల్ని పెద్దిరెడ్డి డైరీ



వాళ్లు పాలు పోయమన్నారు..నేను వైసీపీ కానీ పెద్దిరెడ్డి డెయిరీకి పాలు పోయను.

**మట్టి మాఫియాతో ఇబ్బందులు పడుతున్నాం!**
**- వై.ప్రేమ్ కుమార్, ఇటుకబట్టీ కూలీ, గుట్టమీద హరిజనవాడ**

ఇటుకబట్టీలో ఆలిమగలం రోజంతా కష్టపడితే రూ.800 కూలీ వస్తుంది. ఇద్దరం కలసి ట్రక్కు మట్టిని తొక్కాలి. రోజుమొత్తం తొక్కితేకానీ ట్రక్కు మట్టిని తొక్కగలం. గతంలో ట్రక్కు మట్టి రూ.250 నుండి రూ.300 లోపు ఉండేది. ఇప్పుడు మాఫియా వల్ల మట్టి దొరక్క ఇటుకలు తయారు చేయడం కష్టంగా ఉంది. మట్టి అందుబాటులో ఉన్నా ఎక్కువ రేటు పెట్టి కొనాల్సి రావడం వల్ల ఓనర్లు ముందుకు రావడం లేదు. దీంతో అప్పుడప్పుడు కూలీ లేక మేము ఇబ్బంది పడుతున్నాము. మట్టిఖర్చులు పెరగడం వల్ల ఇటుక రేటు పెరిగి కొనేవాళ్లు తక్కువయ్యారు. దీని వల్ల కూడా ఇటుక అమ్ముడుపోవడం లేదు. దీంతో పని దొరక్కుండా పోతోంది.






# మహిళలను మోసగించిన నయవంచకుడు జగన్ రెడ్డి!

**- మహిళలతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్**



**తాలిబన్లను మించిపోయిన జగన్మోహన్ రెడ్డి పాలన**
**టిడిపి అధికారంలోకి వచ్చాక స్వయం ఉపాధికి పెద్దపీట**
**వైసిపి ప్రభుత్వంలో రద్దుచేసిన పెన్షన్లను పునరుద్ధరిస్తాం**

మహిళలను మోసగించిన నయవంచకుడు జగన్ రెడ్డి!
తాలిబన్లను మించిపోయిన జగన్మోహన్ రెడ్డి పాలన
టిడిపి అధికారంలోకి వచ్చాక స్వయం ఉపాధికి పెద్దపీట
వైసిపి ప్రభుత్వంలో రద్దుచేసిన పెన్షన్లను పునరుద్ధరిస్తాం
మహిళలతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

తంబళ్లపల్లి: మహిళలను వంచించి దారుణంగా మోసగించిన నయవంచకుడు జగన్మోహన్ రెడ్డి. జగన్ పాలనలో ఒక్క హామీ కూడా మహిళలకు నెరవేర్చలేదని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం మద్దయ్యప్పగారిపల్లిలో మహిళలతో యువనేత నారా లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి అమ్మఒడి ఇస్తామని మాట ఇచ్చి, ఒక్కరికే అమలు చేస్తున్నాడు. సంపూర్ణ మద్య నిషేధం చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి, రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నా నోరు మెదపడం లేదు. జగన్ రెడ్డి పాలనలో ఆర్టీసీ ఛార్జీలు 3సార్లు, కరెంటు ఛార్జీలు 7సార్లు పెంచాడు. ఇదేంటని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. వైసీపీ పాలనలో ధరలు ఆకాశాన్నంటాయి. జగన్ రెడ్డి నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు, ఇంటిపన్ను, చెత్తపన్నుతో సామాన్యుల నడ్డి విరుస్తున్నాడు. రానున్న కాలంలో పీల్చే గాలికి కూడా జగన్ రెడ్డి పన్ను వేసేలా





ప్రవర్తిస్తున్నాడు. జగన్ రెడ్డి పాలన తాలిబన్ల పాలనను మించిపోయింది. వైసీపీ నాయకులు అమాయకులను టార్గెట్ చేసి వేధిస్తున్నారు. టీడీపీ కి చెందిన వారిని వేధించిన వైసీపీ వారిపై 2024లో అధికారంలోకి వచ్చాక తగిన చర్యలు తీసుకుంటాం. వైసీపీ రద్దు చేసిన రేషన్ దుకాణాలను గతంలో నిర్వహించిన వారికే ఇస్తాం.

**రద్దుచేసిన పెన్షన్లు పునరుద్ధరిస్తాం!**

జగన్ రెడ్డి కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్...ఇప్పటికే 6లక్షల పెన్షన్లను వివిధ కారణాలు చూపి జగన్ సర్కార్ కట్ చేసింది. చంద్రబాబు పాలనలో పెన్షన్ ను రూ.200 నుండి రూ.2.000లకు పెంచారు. పెన్షన్ పెంపు పై చంద్రబాబు 2014ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా పెంచారు. జగన్ రెడ్డి 2019 ఎన్నికల

11వ

చైతన్యరథం

# మహిళలను మోసగించిన నయవంచకుడు జగన్ రెడ్డి!

**- మహిళలతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్**

**(I తరువాయి)**

ముందు పెన్షన్ ను రూ.3వేలకు పెంచుతానని హామీ ఇచ్చి ఇప్పటికి 4దశల్లో కేవలం రూ.750మాత్రమే పెంచాడు. జగన్ రెడ్డి పాలనలో అన్యాయంగా పెన్షన్ కోల్పోయిన ప్రతి ఒక్కరికీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే పెన్షన్లు ఇస్తాం. ఎవరూ అధైర్య పడొద్దు. ఉద్యోగాల భర్తీ విషయంలో జగన్ రెడ్డి సర్కార్ విఫలమైంది. అధికారంలోకి వస్తే 2.30లక్షల ప్రభుత్వ



ఉద్యోగాలు భర్తీ చేస్తామని జగన్ రెడ్డి హామీ ఇచ్చాడు. ప్రతియేటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పాడు. అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు అడిగిన యువకులను అక్రమ కేసులు పెట్టి జైళ్లలో పెడుతున్నాడు. చంద్రబాబు సీఎంగా ఉండగా 32వేల ప్రభుత్వ ఉద్యోగాలను డీఎస్సీ ద్వారా భర్తీ చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తాం. ప్రభుత్వ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ఇది నా హామీ. మొదటి జాబ్ క్యాలెండర్ 2025జనవరిలో ఇస్తున్నాం. అధికారంలోకి వచ్చాక వలసలను నివారిస్తాం! చంద్రబాబు సీఎంగా ఉండగా ప్రైవేటు రంగంలో 40వేల పరిశ్రమలు తెచ్చి సుమారు 5.30లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. ఈ విషయాన్ని వైసీపీ అసెంబ్లీలో ఒప్పుకుంది. చంద్రబాబు పాలనలో జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా అని గూగుల్ లో వెతికితే ఏపీ అని సమాధానం వచ్చేది. జగన్ రెడ్డి పాలనలో గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాని వెతికితే ఏపీ పేరు చూపిస్తోంది. జగన్ చేతకాని తనం వల్ల ఏపీకి పెట్టుబడులు రావడం లేదు. ఫలితంగా యువతకు ఉద్యోగాలు లేవు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చాక మన రాష్ట్రం యువత పక్క రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వెళ్లకుండా చూస్తాం. పక్క రాష్ట్రం వాళ్లే మన రాష్ట్రానికి ఉద్యోగాల కోసం వచ్చేలా పెట్టుబడులు తెచ్చి, ఉద్యోగాలు సృష్టిస్తాం. జగన్ పాలనలో స్వయం ఉపాధిని పూర్తిగా చంపేశారు. కార్పొరేషన్ల ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మొత్తం నిలిపేశారు. ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రిని ఉద్యోగాలు అడిగితే కోడి, గుడ్డు అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు. యువతను గందరగోళంలోకి నెడుతున్నాడు. జగన్ రెడ్డి మరోసారి సీఎం అయితే ఐటీ చదువుకున్నవాళ్లంతా ఉపాధి కూలీల మాదిరి రాష్ట్రం వదిలి పారిపోవాల్సిన పరిస్థితులు వస్తాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తాం.

**స్వయం ఉపాధికి పెద్దపీట వేస్తాం**

మహిళలకు స్వయం ఉపాధికి చంద్రబాబు పెద్దపీట వేశారు. గతంలో కుట్టు మిషన్లను కూడా అందించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్వయం ఉపాధి కార్యక్రమాలతో పాటు, కొన్ని కంపెనీల్లో మహిళలకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. జగన్ రెడ్డి కక్షసాధింపు రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్. టీడీపీకి చెందిన మహిళలు, వారి కుటుంబాలను వైసీపీ ప్రభుత్వం వేధిస్తోంది. తంబళ్లపల్లిలో తాలిబన్ తరహా పాలన జరుగుతోంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలను ఆదుకుంటాం. వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. చంద్రబాబు సీఎం అయ్యాక పన్నులను తగ్గించి, నిత్యావసరాల ధరలను తగ్గిస్తాం. కేరళ రాష్ట్రం ధరల తగ్గింపునకు రూ.2వేల కోట్లతో నిధిని ఏర్పాటుచేసింది. ఆ తరహాలో నిత్యావసరాల ధరల తగ్గింపుకు చర్యలు తీసుకుంటాం. జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు బాధలు పెరిగాయి... మీ బాధలు పోవాలంటే...చంద్రబాబు సీఎం కావాలి.

**వైసిపి పాలనలో మహిళలకు కరువైన రక్షణ**



వైసీపీ పాలనలో మహిళలకు, చిన్నారులకు రక్షణ లేకుండా పోయింది. జగన్ రెడ్డి పాలనలో 900మంది మహిళలపై అత్యాచారాలు జరిగాయి. ఒక్కరికి కూడా దిశచట్టం ప్రకారం శిక్షలు పడలేదు. కానీ దిశచట్టం, యాప్ అంటూ జగన్ సర్కార్ ప్రచారం ఊదరగొడుతోంది. హాజీరాజి, మిస్బ వంటి మైనారిటీ



యువతులు వైసీపీ నాయకుల వేధింపులు, ఆగడాలకు బలయ్యారు. సీఎం ఇంటి సమీపంలోనే రాణి అనే అంధ యువతిని రాజు అనే యువకుడు గంజాయి మత్తులో దారుణంగా చంపేశాడు. నా తల్లి ఓ సీఎం కి కూతురు, మరో సీఎంకు భార్య. నా తల్లికి రాజకీయాలు అంటే పడవు. అందుకే ఆమె ఏనాడూ బయటకు రాదు. నా తల్లిని జగన్ రెడ్డి, తన గ్యాంగ్ అసెంబ్లీ వేదికగా అవమానిస్తే..నా తల్లి కోలుకునేందుకు నెలరోజులు పైనే పట్టింది. నా తల్లిని అవమానించిన శాసనసభ్యులను ముఖ్యమంత్రి జగన్ కనీసం మందలించలేదు. క్షమాపణలు చెప్పించలేదు. వైసీపీ మహిళా శాసనసభ్యురాలు, మంత్రి రోజాకే మహిళలంటే గౌరవం లేదు. ముఖ్యమంత్రితో పాటు వైసీపీ ఎమ్మెల్యేలకు ఏమాత్రం మహిళలంటే గౌరవం లేదు. ఏపీలో గత మూడేళ్లలో 52వేల మంది మహిళలపై దాడులు జరిగాయని కేంద్రం నివేదికలు చెబుతున్నాయి. జగన్ రెడ్డి పాలనలో మహిళల అభద్రతకు ఈ గణాంకాలు నిదర్శనం.

**అభహాస్తం నిధులను దోచుకున్న ఘనుడు జగన్**

జగన్ రెడ్డి పేద డ్వాక్రామహిళల అభయహస్తం డబ్బులు రూ.2,200కోట్లు దోచుకున్నాడు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఈ డబ్బులను రికవరీ చేసి, మీకు అందేలా చూస్తాం. మద్యంపై జగన్ రెడ్డి రూ.25వేల కోట్లు అప్పులు చేశాడు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇంత నీచానికి పాల్పడలేదు. చంద్రబాబు పాలనలో 130 సంక్షేమ కార్యక్రమాలను పేదవారికోసం అమలు చేశారు. ఒక్క ఛాన్స్ అని అడిగిన వాడిని నమ్మారు...అతను అధికారంలోకి వచ్చాక 100సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశాడు. చంద్రబాబు పాలనలో ఏనాడూ ఆర్టీసీ ఛార్జీలు పెంచలేదు. కరెంటు ఛార్జీలు పెంచలేదు. పేదవాడికి పట్టెడన్నం మూడు పూటలా పెట్టాలనే ఉద్దేశంతో చంద్రబాబు అన్న క్యాంటీన్లు పెడితే వాటిని కూడా జగన్ రెడ్డి మూసేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లను అన్నింటినీ పేదవాళ్లకు అందుబాటులోకి తెస్తాం.

**డ్రిప్ ఇరిగేషన్ తెచ్చి ఆదుకుంది చంద్రబాబే!**

రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ తెచ్చి ఆదుకుంది చంద్రబాబునాయుడు. చంద్రబాబు పాలనలో 90శాతం సబ్సిడీపై డ్రిప్ ఇచ్చారు. రైతులను ఆదుకున్నారు. జగన్ సీఎం అయ్యాక డ్రిప్ ను పూర్తిగా రద్దు చేసి రైతులను నాశనం చేస్తున్నాడు. రైతులేని రాజ్యంగా ఏపీని చేస్తున్నాడు. మోటార్లకు మీటర్ల పేరుతో జగన్ రెడ్డి రైతు మెడకు ఉరితాళ్లు బిగించాలని చూస్తున్నాడు. రైతులెవరూ ఆ మీటర్లను అంగీకరిస్తూ సంతకాలు పెట్టొద్దు. ఎదురు తిరగండి. మీకు మేం అండగా నిలబడతాం. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చాక రైతులకు గతంలో అమలు చేసిన పథకాలన్నీ అమలు చేస్తాం. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను అందిస్తాం.

**మహిళలతో ముఖాముఖిలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

**సర్వాజ్,తంబళ్లపల్లి:** నా భర్తను పోలీసులు అరెస్టు చేసి కొట్టడం వల్ల ఆయన వికలాంగుడు అయ్యాడు. అతన్ని రుయాలో చూపించుకుంటున్నాను. సరైన వైద్యం అందడం లేదు. నా భర్త కాలు తీసేయాలని వైద్యులు చెబుతున్నారు. నా కుటుంబాన్ని పోషించేవారు లేరు. నా కుటుంబం చాలా ఇబ్బందుల్లో ఉంది. వైసీపీ పాలనలో మేం రోడ్డున పడ్డాం. మీరే మమ్మల్ని ఆదుకోవాలి.



**సిద్దమ్మ,కోసువారిపల్లి:** పంచాయతీ ఎన్నికలు జరిగిన నాటి నుండి నన్ను డ్వాక్రా బుక్ కీపర్ గా వైసీపీ నాయకులు తొలగించారు. డ్వాక్రా సభ్యులంతా నేనే కావాలని కోరి సంతాకాలు పెట్టినా నాకు ఉద్యోగం లేకుండా చేసి వేధిస్తున్నారు.

**నారాయణమ్మ,గట్టు గ్రామం:** నా వయస్సు 70సంవత్సరాలు. నన్ను చూసేందుకు ఎవరూ లేరు. ప్రభుత్వం కనీసం పెన్షన్ కూడా ఇవ్వడం లేదు. మీరే నన్ను ఆదుకోవాలి.

**అర్చన, గుర్రంకొండ:** రోజుకు 30-40 కిలోమీటర్లు ప్రయాణం చేసి కాలేజీలకు వెళుతున్నాం. చదువుకున్నవాళ్లం నిరుద్యోగులుగా మిగిలిపోతున్నాం. మాకు ఉద్యోగాలు ఇచ్చే విషయమై మీరైనా చర్యలు తీసుకోండి.

**దీపిక, రెడ్డికోట:** మేం డిగ్రీ చదువుతున్నాం. మా చదువులు పూర్తయ్యాక మాకు ఉద్యోగాలు వస్తాయా?

**లక్ష్మి, గట్టుగ్రామం:** డిగ్రీ చదివే విద్యార్థులకు అందుబాటులో కాలేజీలు లేవు, హాస్టళ్లు లేవు. వాటిని ఏర్పాటు చేయాలి. వైసీపీ పాలనలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టే చర్యలను మీరు అధికారంలోకి వచ్చాక తీసుకోవాలి.

**కూసాలపల్లి గ్రామ మహిళ:** 25ఏళ్లుగా మేం అభయహస్తం కట్టాం. మాకు 60సంవత్సరాలు దాటినా మేం కట్టిన ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. మా డబ్బులను ప్రభుత్వం దోచుకుంది. మా డబ్బులు మాకు ఇప్పించండి బాబు.

**కోసువారిపల్లి గ్రామమహిళ:** నా ఆరోగ్యం బాగానే ఉంది. కానీ నాకు మెంటల్ అని తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో వైసీపీ నాయకులు రాయించారు. నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పిచ్చిపిచ్చిగా పెంచిన వైసీపీ నాయకులకు పిచ్చిపట్టిందా? ప్రశ్నించే నాకు పిచ్చిపట్టిందా? అనే అనుమానం ఉంది. మీరు అధికారంలోకి వచ్చాక మహిళలకు న్యాయం చేయాలి.

**ఉమాదేవి,ముతకపల్లి ఎంపీటీసీ:** 25ఏళ్లుగా మాకు రేషన్ షాపు ఉండేది. వైసీపీ అధికారంలోకి వచ్చాక దాన్ని రద్దు చేశారు. నా భర్త కాంట్రాక్టు పనులు చేస్తే బిల్లులు ఇవ్వకుండా వేధిస్తున్నారు.

**సునీత, కోసువారిపాలెం:** పీపీహెచ్చ్ పైపును రూ.200 నుండి రూ.900కి పెంచేశారు. డ్రిప్ ఇరిగేషన్ నిలిపేశారు. పొలం మొత్తానికి కాకుండా సగం డ్రిప్ మాత్రమే ఇస్తామని వైసీపీ నాయకులు, అధికారులు చెబుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక రైతులను ఆదుకోవాలి.

**రాణి, తంబళ్లపల్లి:** నేను టైలరింగ్ చేస్తున్నాను. చాలా మంది టైలరింగ్ నేర్చుకున్నారు. కానీ వారికి కుట్టు మిషన్ కొనుక్కునే స్థోమత లేక ఖాళీగా ఉన్నారు. మీరు మిషన్లు ఇచ్చి మహిళలకు స్వయం ఉపాధి అందించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

**గంగాదేవి, ములకలచెరువు:** నా తండ్రి పంచాయతీలో సుదీర్ఘ కాలం పనిచేశాడు. కొంతకాలం క్రితం చనిపోయాడు. ఆ ఉద్యోగంలో నా తమ్ముడు పనిచేస్తున్నాడు. నా తమ్ముడిని అకారణంగా వైసీపీ నాయకులు తొలగించారు. మీరే మా కుటుంబాన్ని ఆదుకోవాలి.

# గవర్నర్ వ్యవస్థను అవమానించారు

(మొదటిపేజి తరువాయి)

4 ఏళ్లలో జగన్ సాగించిన విధ్వంశకర పాలనని గవర్నర్ ప్రసంగంలో మెరుగ్గా చూపే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం రాసిచ్చిన అబద్ధాలు చదవలేక గవర్నర్ చాలా సార్లు తడబడ్డారు. అవాస్తవాలు, అసత్యాలు జీర్ణించుకోలేక ప్రసంగం మధ్యలో మంచినీళ్లు తాగారు.

నాడు – నేడు పేరుతో విద్యా వైద్య రంగాలను నిర్వీర్యం చేశారు. ఇంకో ఏడాదిలో ఇంటికి పోయే ముఖ్యమంత్రి రాబోయే 5ఏళ్ల గురించి మాట్లాడటం సిగ్గుచేటు. బడ్జెట్ సమావేశాలు మొక్కుబడిగా నిర్వహిస్తూ, ప్రతిపక్షం గొంతునొక్కేసి సొంత డబ్బాలు కొట్టుకుంటున్నారు.

**అప్పులకోసం తాకట్టు పెట్టారు : పయ్యావుల కేశవ్**



పాతగవర్నర్ ను అప్పులకోసం తాకట్టుపెట్టారు. కొత్తగా వచ్చిన గవర్నర్ స్థాయిని తగ్గించి, సభసాక్షిగా గవర్నర్ వ్యవస్థను అవమానించారు. గవర్నర్ పట్ల ప్రభుత్వం వ్యవహరించినతీరు రాజ్యాంగాన్ని అవహేళన చేయడమే. : శ్రీ పయ్యావుల కేశవ్. " కేంద్రంలో రాష్ట్రపతి, రాష్ట్రంలో గవర్నర్, అలాంటి గవర్నర్ తో ముఖ్యమంత్రిని పొగిడించడం, వైసీపీప్రభుత్వానికే చెల్లింది. గవర్నర్ తో ముఖ్యమంత్రిని పొగిడించేంత (అవర్ డైనమిక్ చీఫ్ మినిస్టర్ అని) సాహసం ప్రభుత్వం ఎలాచేసింది? 40 నుంచి 50ఏళ్లవరకు చట్టసభల్లో గవర్నర్ మాట్లాడింది చూస్తే ఎక్కడా ఇలాంటి విపరీతధోరణి కనిపించదు. రాజ్యాంగవ్యవస్థలో గవర్నర్ పెద్దా.. లేక ముఖ్యమంత్రి పెద్దా? గవర్నర్ ప్రసంగమే అయినా, ఆయన చదివే ప్రతుల్ని తయారుచేసేది ప్రభుత్వమే. గతంలో గవర్నర్ గాపనిచేసిన వ్యక్తిని తాకట్టుపెట్టారు. ఇప్పుడు గవర్నర్ గా వచ్చినవ్యక్తి స్థాయిని తగ్గించారు. గవర్నర్ కంటే ముఖ్యమంత్రి గొప్ప అనడం గవర్నర్ వ్యవస్థను అవమా నపరచడం కాదా? ఎన్నికల కమిషనర్ పట్ల, హైకోర్ట్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులపట్ల, గతగవర్నర్, ప్రస్తుత గవర్నర్ పట్ల ప్రభుత్వం వ్యవహరిం చినతీరు రాజ్యాంగాన్ని అవహేళన చేయడమే. గవర్నర్ అసెంబ్లీలోకి వచ్చేటప్పుడు కచ్చితమైన సమయపాలన ఉంటుంది. ముఖ్యమంత్రి, ఇద్దరు సభాపతులు గవర్నర్ కు ఎదురెళ్లి, స్వాగతంపలికి ఆయన్ని సభలోకి తీసుకురావడం సభాసంప్రదాయం..అనాదిగా వస్తున్న విధానం. కానీ నేడు ఈ ప్రభుత్వం గవర్నర్ ను సరైనపద్ధతిలో రిసీవ్ చేసుకోలేదు. ముఖ్యమంత్రి వచ్చేవరకు గవర్నర్ ఎదురుచూడాలా? గవర్నర్ ని తీసుకెళ్లి, సభాపతిస్థానం లో కూర్చోబెట్టకముందే, సభకురావాలని ముఖ్యమంత్రికి తెలియదా? కౌల్ అండ్ షక్దర్ ని యమావళిలో గవర్నర్ ను సభలోకి ఎలా ఆహ్వానించాలో, ఆయనకు ఎలా స్వాగతం పలకా లో స్పష్టంగాఉంది. కానీ జగన్ ప్రభుత్వం నేడు ఆ నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిం ది. గవర్నర్ ను అసెంబ్లీలో వేచిఉండేలా చేయడం ముమ్మాటికీ ఆయనపై జగన్ కు ఉన్న చిన్నచూపుకు సంకేతం. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం మొత్తం పొగడ్తలు, సత్యదూరమైన విషయాలు, చేయనిపనుల్ని చేసినట్టు చెప్పుకోవడాల సమాహారమేనని చెప్పాలి. జగన్ ప్రభుత్వంలో నియమాలు, నిబంధనలకు విలువలేదు. ముఖ్యమంత్రిని పొగ డటం, ఆయనకు అనుకూలంగా పనిచేయడం. ఆయన ఆదేశాలే శిరోధార్యం అన్నట్లు రా జ్యాంగ వ్యవస్థలు పనిచేస్తున్నాయి. వైసీపీప్రభుత్వంలో రాజ్యాంగం, విధివిధానాలు, ప్రోటో కాల్ ఎక్కడా, ఎప్పుడూ కనిపించలేదు. ముఖ్యమంత్రి విశాఖే రాజధాని అంటాడు. ఆర్థిక మంత్రేమో బెంగుళూరు వెళ్లి విశాఖే రాజధాని అంటాడు. బయటవేదికలపై రాజధానిగురించి మాట్లాడతారు. కానీ శాసనసభలో మాత్రం రాష్ట్రరాజధాని ఏదో స్పష్టంచేయరు. రాష్ట్రంలో ఎక్కడా అమల్లోలేని దిశాయాక్ట్ గురించి గవర్నర్ తోనే అబద్ధాలు చెప్పంచారు. ఇరిగేషన్ ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి లేదు. అందుకే ఏంచేశామో చెప్పుకోలేక క్లీన్ డ్రింకింగ్ వాటర్ గు రించి చెప్పించారు. చేనేత, చేతివృత్తుల ప్రస్తావన గవర్నర్ ప్రసంగంలో ఎక్కడాలేదు.

**అబద్ధాలు చదవలేక గవర్నర్ తడబడ్డారు: నిమ్మల రామానాయుడు**



గవర్నర్ ప్రసంగం పూర్తిగా అసత్యాలు, అబద్ధాలతో సాగింది. 4ఏళ్ల జగన్ విధ్వంసకరపాలన ఏదైతే ఉందో, దాన్ని గవర్నర్ ప్రసంగంలో మెరుగ్గా చూపే ప్రయత్నంచేశారు. గవర్నర్ ప్రసం గానికి, వాస్తవాలకు చాలాచాలా వ్యత్యాసం ఉంది. నాడు-నేడు పేరుతో పాఠశాలలకు పైపైన మెరుగులుదిద్ది, 3,4,5 తరగతుల్నిరద్దుచేసిన ప్రభుత్వం విద్యావ్యవస్థగురించి మాట్లాడటం సిగ్గుచేటు. వైద్యసేవలు అందక పేదలు, మరీముఖ్యంగా మహిళలు నానాఅవస్థలు పడుతుం టే ఈ ప్రభుత్వం ఆరంగాన్ని ఉద్ధరించినట్టు చెప్పుకుంటోంది. ప్రసవంకోసం డోలీలు, మంచాల పై వెళ్లాల్సిన దుస్థితికి మహిళలురావడం, మృతదేహాలను ద్విచక్రవాహనాలపై తీసుకెళ్లడమే నా ఈప్రభుత్వం వైద్యరంగంలో సాధించినప్రగతి? 5ఏళ్లలో 25లక్షల ఇళ్లు కట్టిస్తామన్న జగన్ హామీ ఏమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 4ఏళ్లలో కేవలం 5ఇళ్ళు(ఐఏవై) మాత్రమే నిర్మించింద ని కేంద్రప్రభుత్వమే పార్లమెంట్ సాక్షిగా చెప్పింది. ఇళ్లపట్టాల పేరుతో నివాససముదాయాల కు 15, 20 కిలోమీటర్ల దూరంలో పేదలకు ఇళ్లస్థలాలు (సెంటుభూమి)ఇస్తే, ఇళు నిర్మించిన ట్టా? ఆపట్టాలు పేదలకు ఎందుకూ పనికిరాకుండాపోయాయి. గవర్నర్ ప్రసంగంలో ఇళ్లనిర్మాణాన్ని ప్రభుత్వం అపహాస్యంగా మార్చిందనేచెప్పాలి. వైఎస్సార్ ఆసరా పేరుతో మ హిళలకు ఇచ్చింది గోరంత అయితే, దాన్నికూడా గవర్నర్ ప్రసంగంలో గొప్పగాచెప్పారు. వై ఎస్సార్ పింఛన్ గురించి కూడా పచ్చి అబద్ధాలే చెప్పించారు. 300యూనిట్ల విద్యుత్ అని, నాలుగుచక్రాల వాహనం ఉందని, ఇన్ కంట్యాక్స్ కడుతున్నారని ఎప్పటినుంచో ఉన్న 5లక్షల పింఛన్లకు ప్రభుత్వం కోతపెట్టింది. కానీ గవర్నర్ ప్రసంగంలో ఆఊసే లేదు.

విభజనచట్టం కాలపరిమితి 10నెలల్లో ముగుస్తున్న తరుణంలో గవర్నర్ ప్రసంగంలో ప్రభు త్వం ఎక్కడా ఆ అంశాన్ని ప్రస్తావించలేదు. 4ఏళ్లలో ఒక్కరూపాయికూడా వైఎస్సార్ కల్యాణ మస్తు పథకంకింద అర్హులకు అందలేదు. కానీగవర్నర్ ప్రసంగంలో ఆ పథకం బ్రహ్మాండంగా అమలుచేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వర్గానికి చెందినవారిని కీలకపదవుల్లో నియ మించి, నిధులు విధులు, కుర్చీలులేని పదవులుబీసీలకు ఇవ్వడమే జగన్ అమలుచేస్తున్న సామాజిక న్యాయం. ఆసామాజికన్యాయం గొప్పగా ఉన్నట్టు గవర్నర్ తో అబద్ధాలు చెప్పిం చారు. రైతులు నానాఅవస్థలుపడుతుంటే, పండించిన పంటఉత్పత్తులు కూడా అమ్ముకోలేక విలపిస్తుంటే, రైతుసంక్షేమం గొప్పగా ఉన్నట్లు గవర్నర్ తో చెప్పించారు. రైతుభరోసా కేంద్రా లు రైతుభక్షక కేంద్రాలుగా మారితే, అవే గొప్పగాపనిచేస్తున్నట్టు గవర్నర్ తో చెప్పించారు. అలానే వైఎస్సార్ జలకళ పథకంకింద రాష్ట్రంలో ఎక్కడా ఒక్కబోర్ కూడావేసింది లేదు. ఇరిగే షన్ ప్రాజెక్ట్ ల పనితీరు నత్తనడక కంటే అన్యాయంగాఉంది. టీడీపీప్రభుత్వం పోలవరాన్ని 72శాతంపూర్తిచేస్తే, 4ఏళ్లలో జగన్ 2శాతంకూడా పూర్తిచేయలేదు. 2021, 2022, 2023 అంటూ తేదీలు మారుస్తూ, అబద్ధాలు చెబుతున్నారుగానీ, అవగింజంతకూడా పనిజరగడం లేదు. స్వయంగా కేంద్రజలశక్తి మంత్రే పోలవరంప్రాజెక్ట్ ను ఏపీప్రభుత్వం ఎన్నికలనాటికి పూర్తిచేయలేదని తెగేసిచెప్పారు. అభివృద్ధి, సంక్షేమాన్ని అటకెక్కించిన జగన్, గవర్నర్ ప్ర సంగంలో మాత్రం అంతా బాగుందని చెప్పించారు. ప్రభుత్వం రాసిచ్చిన అబద్ధాలు చదవలేక గవర్నర్ చాలాసార్లు తడబడ్డారు.

**అప్పుల కోసమే జిడిపిని పెంచారు: గోరంట్ల బుచ్చయ్యచౌదరి**



గవర్నర్ ప్రసంగంలో కూడా ముఖ్యమంత్రి పేర్లపిచ్చి, రంగులపిచ్చే బయటపడింది. జగనన్న, వైఎస్సార్ పేర్లుతప్ప గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా కొత్తపదాలు లేవు. నాతో ఇన్ని అబద్ధాలు, అవాస్తవాలు చెప్పించారా అని గవర్నర్ కూడా ఇంటికెళ్లాక బాధపడతారు. కొత్తగా వచ్చారు..రాష్ట్రం గురించి, ప్రభుత్వం గురించి తెలుసుకోవడానికి ఆయనకు కొంతసమయం పడుతుందని తాముకూడా సంయమనంతో వ్యవహరించాము. గవర్నర్ ప్రసంగం మొత్తం ప్రభుత్వం రాసిచ్చింది కాబట్టే తాము నిరసన వ్యక్తంచేశాము. దిశాయాప్ గురించి కల్లబొల్లి క బుర్లు చెప్పారు. ఇంకోసంవత్సరంలో ఇంటికెళ్లే ముఖ్యమంత్రి, రాబోయే 5ఏళ్లగురించిచెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఎవరైనా ఈ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారా? రైతులకు, వ్యవసాయరంగానికి ఈ ప్రభుత్వం చేసింది శూన్యం. కేవలం అప్పులకోసమే ప్రభుత్వం జీడీపీ 14శాతం ఉన్నట్లు అబద్ధాలు చెప్పింది. వాస్తవంగా 7శాతంకూడా లేదు. కేపిటల్ వ్యయం ఎక్కడాఖర్చుపెట్టలేదు. ప్రజలసొమ్ము ఖర్చుపెట్టి చట్టసభలు నిర్వహిస్తున్నప్పుడు ఆ సభల్లో చెప్పే అంశాలు కాస్తైనా వాస్తవాలకు దగ్గరగా ఉండాలికదా! కేంద్రప్రభుత్వం రైతుభరోసా కిందఇస్తున్న సాయాన్ని తానే ఇస్తున్న ట్టు జగన్ సొంతడబ్బాలు కొట్టుకుంటున్నాడు. 80లక్షల మంది రైతులుంటే, కేవలం 52లక్ష లమందికి మాత్రమే రైతుభరోసా కింద అరకొరసాయంచేస్తున్నారు. అదికూడా ఒకరైతుకి ఒక సంవత్సరం ఇస్తే, మరోసంవత్సరం ఇవ్వడంలేదు. 4ఏళ్లలో రాష్ట్రంలో3వేలమంది రైతులు ఆత్మహత్యచేసుకున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీదేశంలోనే 3వస్థానంలోఉంది. కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వస్థానంలోఉంది. అయినా సిగ్గులేకుండా ప్రభుత్వం అబద్ధాలే చెబుతోంది. పనికిమాలిన ముఖ్యమంత్రి రైతుల్ని ఉద్ధరిస్తే, వారుఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వంలో గిట్టుబాటు ధర ఎక్కడైనా అమలవుతోందా? గవర్నర్ తో ప్రభుత్వంచెప్పించిన అంకెలన్నీకూడా వాస్తవవిరుద్ధాలే. జగనన్న ఇళ్లపట్టాలపేరుతో ప్రభుత్వంఇచ్చిన పట్టాలెన్ని.. కొన్నభూమిఎంత...ఎంతధరకుకొన్నది? ఇళ్లపట్టాలిచ్చి ఇళ్లు కట్టాల్సిందే అంటే పేదలు ఎలాకడతారు? నీళ్లు, కరెంట్ రోడ్లులేని ప్రాంతాల్లో స్థలాలిచ్చి ఇళు కట్టాల్సిందే అంటూ వాలంటీర్ల తో బెదిరిస్తున్నారు. చంద్రన్నబీమాను ఎందుకు రద్దుచే శారు? అన్నక్యాంటీన్లు ఎందుకు మూసేశారు? రాయలసీమరైతులకు చంద్రబాబు అందించి న డ్రిప్, ఇతరయంత్రపరికరాల్ని ఎందుకు ఆపేశారు? తుంగభద్రపై కర్ణాటక అక్రమప్రాజెక్ట్ లు నిర్మిస్తుంటే జగన్ చోద్యంచూస్తున్నాడు. గవర్నర్ త్వరలో రాష్ట్రపర్యటనచేస్తేనే ఆయనకు వాస్తవాలు బోధపడతాయి. వైసీపీప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా ఒక్కరోడ్డుకూడా వేసింది లేదు. కానీ రోడ్లవేసినట్టు, అన్నీ బ్రహ్మాండంగాఉన్నట్టు గవర్నర్ తోచెప్పించారు. విశాఖలో పరిశ్రమల సమ్మిట్ పేరుతో షోచేశారు. రాష్ట్రంలోని విద్యుత్ఉత్పత్తిఎంత..రాష్ట్రానికి అవసర మైన విద్యుత్ ఎంతనేది తెలియకుండానే ఒప్పందాలుచేసుకున్నారు. రాష్ట్రాన్ని జగన్ ప్రభు త్వం ఆర్థికంగా దివాళాతీయించి, నేరాంధ్రప్రదేశ్ గా మార్చారు. గవర్నర్ రాష్ట్రంలో జరుగుతు న్న పరిణామాలను ఆకళింపుచేసుకొని ప్రభుత్వాన్ని నిలదీయాలి.

**బడ్జెట్ సమావేశాలు కుదించటం బాధాకరం: బెన్డాళం అశోక్**



చివరి బడ్జెట్ అయిన ఈ బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో నేడు ప్రారంభమ య్యాయి. గవర్నర్ ప్రసంగం ఆద్యంతం అభూతకల్పనలు, అవాస్తవాలే. డైనమిక్ ముఖ్యమం త్రి అని ఏ గవర్నర్ దేశచరిత్రలో ఎన్నడూ ప్రస్తావించిందిలేదు. అభివృద్ధి ప్రస్తావనలేకుండా, లేని సంక్షేమంతో ప్రజల్ని మభ్యపెట్టేలా ప్రభుత్వం గవర్నర్ ప్రసంగాన్ని తయారుచేసింది. అమరావతి, పోలవరం ప్రస్తావనలేదు. బడ్జెట్ సమావేశాలు అంటే కనీసం 40 నుంచి 45 రోజులు జరగాలి. కానీ జగన్ ప్రభుత్వం తూతూమంత్రంగా 5, 10రోజులకే పరిమితం చేయడం దుర్మార్గం.

# జనగణనతోనే బీసీలకు న్యాయం



(మొదటిపేజి తరువాయి)

వేధిస్తే 5 లక్షలు ఆర్థిక సహాయం చేసి చంద్రబాబు ఆదుకున్నారన్నారు. టిడిపి హయాంలో 34 శాతం గా వున్న బీసీ రిజర్వేషన్లు వైసీపీ అధికరంలోకి వచ్చాక 10 శాతం తగ్గించి బీసీలకు ద్రోహం చేశారని విమర్శించారు. దీనివల్ల 16,500 మంది పదవులు కోల్పోయారన్నారు. టిడిపి అధికరంలోకి రాగానే జగన్ తగ్గించిన రిజర్వేషన్లను తిరిగి కల్పిస్తామని హామీ ఇచ్చారు. బోయ, వాల్మీకి లను ఎస్టీలలో చేర్చేందుకు టిడిపి వేసిన సత్యపాల్ కమిటీ నివేదికను జగన్ మూలాన పడేశారని విమర్శించారు. టిడిపి అధికరంలోకి వచ్చిన వెంటనే విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణులు, రజకులకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చి జగన్ మోసం చేశారని చెప్పారు. టిడిపిలో ఇప్పటికే బీసీ సాధికార సమితి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాలఏకరిలకు బీసీ సర్టిఫికేట్ లు అందజేస్తామన్నారు. బీసీ సర్టిఫికేట్ ల జారీని సరళీకృతం చేసి, ఒక సారి తీసుకుంటే సరిపోయేలా నిబంధనలు మార్పుచేస్తామని చెప్పారు. అదేవిధంగా బీసీల రక్షణ కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. టిడిపి హయాంలో యాదవ కులస్తులకు తుడా, ఆర్థికశాఖ లతో పాటు పలు పదవులు ఇచ్చి ప్రోత్సహించిందని చెప్పారు. జగన్ 420 కి ట్రేడ్ మార్కు లా మారారని విమర్శించారు. తాను జగన్ మాదిరి లక్షకోట్లు దోచేసి జైలుకెళ్లలేదన్నారు. కేవలం ప్రజల తరపున పోరాడుతున్నందుకే తనపై కేసులు పెడుతున్నారని చెప్పారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా తాను వెనుకంజ వేసేదిలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ జరుగుతున్నదని ఆరోపించారు. దాదాపు రోజుకు మూడు కోట్ల రూపాయలు ఆదాయం లభిస్తుందన్నారు.

టిడిపి అధికారంలోకి రాగానే రూ. 10లక్షల



చంద్రన్న భీమా అమలు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. పేదరికం లేని రాష్ట్రం చూడాలన్నదే తన కోరిక అని లోకేష్ చెప్పారు. టిడిపి బీసీలకు పుట్టినిల్లు అయినందునే, ఇక్కడి వారిని తీసుకెళ్లి వైసీపీ లో పదవులు ఇస్తున్నారని విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్ర అప్పు రూ.12 లక్షల కోట్లు దాటిందని ఆరోపించారు. కరెంట్ బిల్లులు కట్టలేదని ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ కట్ చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నాడన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆర్థిక రంగాన్ని గాడిలో పెట్టి పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తామని వెల్లడించారు.

# టొమాటో రైతుల్ని ఆదుకుంటాం

- నారా లోకేష్



యువగళం పాదయాత్రలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం పాములవారి పల్లెలో టొమాటో రైతు రమణప్పని కలిశారు. ఈ సందర్భంగా వారిరువురి మధ్య సంభాషణ ఈ విధంగా సాగింది.

**రమణప్ప(రైతు):** నకిలీ నారు, నకిలీ పురుగు మందుల వలన తీవ్రంగా నష్టపోతున్నాం. వైరస్ కారణంగా తీవ్రంగా నష్టపోతున్నాం. వైసిపి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందడం లేదు. దళారీలు మమ్మల్ని దోచుకుంటున్నారు. ఎకరం భూమి లో టొమాటో పంట వెయ్యడానికి సుమారుగా లక్షా 20 వేలు అవుతుంది. సుమారుగా 30 నుండి 40 వేల నష్టం వస్తుంది. వైసిపి ప్రభుత్వం వస్తే టొమాటో ప్రాసెసింగ్ యూనిట్లు పెడతారని హామీ ఇచ్చారు. కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం అన్నారు. టొమాటో రైతుకి ఉన్న కష్టాలను పట్టించుకోవడమే లేదు. డ్రిప్ ఇరిగేషన్ కు ఎటువంటి సబ్సిడీ రావడం లేదు.

**లోకేష్:** టొమాటో రైతుల్ని జగన్ మోసం చేశారు. కచప్, గిచప్ ఫ్యాక్టరీలు పెడతానని మోసం చేసారు. కోల్డ్ స్టోరేజ్ లు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం అన్నారు. ఇచ్చిన ఒక్క హామీ జగన్ నిలబెట్టుకోలేదు. మదనపల్లి టొమాటో మార్కెట్ ని దత్తత తీసుకుంటా అని హామీ ఇచ్చాను. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే టమాటో రైతులు పడుతున్న సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తాం. ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం. డ్రిప్ ఇరిగేషన్ కోసం సబ్సిడీ ఇస్తాం. పెట్టుబడి తగ్గించేలా టొమాటో నారు నుండి పురుగుల మందుల వరకూ నాణ్యత తో పాటు తక్కువ ధరకు అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టొమాటో రైతు కు మద్దతు ధర కల్పిస్తాం.





# ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం

(మొదటిపేజి తరువాయి)

నిర్ణయించారు. జీవో నంబరు 1, చంద్రబాబు పర్యటన, యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్‌కు అడ్డంకులు సృష్టించటం, అక్రమ కేసులు బనాయించటం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో అంశాల వారీగా ఎవరెవరు మాట్లాడాలనే విషయంపై చంద్రబాబు సూచనలు చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# అన్నదాతలను ఆదుకుంటాం

- నారా లోకేష్ హామీ





టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతను కష్టాల నుంచి గట్టెక్కిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గం కుమ్మరిపల్లిలో గ్రామస్తులతో లోకేష్ ముచ్చటించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో విద్యుత్ సరఫరా సరిగా వుండటంలేదని, దీనివల్ల వ్యవసాయంలో తీవ్రంగా నష్టపోతున్నామని, టిడిపి హయాంలో చేసిన నీరు చెట్టు బిల్లులు ఇంతవరకు చెల్లించలేదని, ఎరువులు, విత్తనాల ధరలు పెరగటంతో అప్పులు పాలవుతున్నామని, ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం అందించాలని వారు లోకేష్ కు వివరించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి అధికారంలోకి రాగానే పెట్టుబడులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని చెప్పారు. టొమాటో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మదనపల్లె లో ప్రాసెస్సింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. రైతులను అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం

## కేంద్ర ప్రధాన ఎన్నికల కమీషనర్‌కు వర్ల రామయ్య లేఖ



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందని టిడిపి నేత వర్ల రామయ్య కేంద్ర ప్రధాన ఎన్నికల కమీషనర్‌కు లేఖ రాసారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అధికార దుర్వినియో గానికి పాల్పడింది. ఎన్నికల నియమావళిని యదేచ్ఛగా ఉల్లంఘించింది. కొంతమంది ఎన్నికల అధికారులు అధికారపార్టీతో కుమ్మక్కై ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారు. ఓట్లు నమోదు అధికారులు, గజిటెడ్ అధికారులు ఫేక్ సర్టిఫికేట్లను అంగీకరించి వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారు. బోగస్ ఓట్లపై సరైన విచారణ చేయలేదు. గ్రాడ్యుయేట్లు కాని వారిని ఓటర్ల జాబితాలో చేర్చారు. ఒక్కొక్క గృహంలోనే దాదాపు 30 మంది గ్రాడ్యుయేట్ లకు పైగా ఓటర్లను లిస్ట్ లో చేర్చారు. వైసీపీ పార్టీ ఆఫీసు పేరుతో మూడు డజన్ల ఫేక్ గ్రాడ్యుయేట్ ఓట్లను చేర్చారు. ఒక్కో ఓటర్ కు రూ.1000 పంచమని సాక్షాత్తు రాష్ట్ర శిశు, మహిళా సంక్షేమశాఖా మంత్రి ఉషశ్రీ చరణ్ అధికారులను, వైసీపీ కార్యకర్తలను ఆదేశిస్తున్న వీడియో బయటకు వచ్చింది. ఎన్నికల ప్రచారం ముగిసినప్పటికీ వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కడప జిల్లా తంబళ్లపల్లెలో ర్యాలీ చేపట్టి ఓటర్లను ప్రభావితం చేశాడు. విశాఖపట్నం లో వార్డు నెం 16 లో వైసీపీ మద్దతుదారుడు ఈశ్వర్ రావు ఓటర్లకు నగదు పంపిణీ చేశాడు. తిరుపతి టౌన్ బూత్ నం.223 లో 9 వ తరగతి చదివిన విజయ అనే మహిళా దొంగఓటు వేయడానికి వచ్చింది. ప్రొద్దుటూరులో పోలింగ్ బూతు నం. 62, 63, 64 లలో సైతం వైసీపీ మద్దతుదారులు ఓటర్లకు నగదు పంపిణీ చేశారు.దొంగ ఓట్లు వేసుకునేందుకు వైసీపీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డి లు టిడిపి నేత మబ్బు దేవనారాయణ రెడ్డిని పోలీసులతో అక్రమ అరెస్టు చేయించారు. ఒంగోలులో పోలింగ్ బూతుల వద్ద ఏర్పాటు చేసుకున్న టిడిపి టెంట్లను బలవంతంగా తొలగించారు. విశాఖపట్నం 53 వ వార్డులో బర్కత్ అలి అనే వ్యక్తి డబ్బులు పంచుతూ కెమెరాకు చిక్కారు. ఉపముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు పోలింగ్ కి 48 గంటలు ఉండనగా వైసీపీ జెండాలను ఎగురవేసి ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడ్డారు. బోగస్ ఓటర్లను అడ్డుకున్నందుకు తిరుపతిలో టిడిపి నేత నరసింహాయాదవ్ ను అక్రమ అరెస్టు చేశారు. పత్తికొండ అసెంబ్లీలో వైసీపీ మద్దతుదారులు డబ్బులు పంచుతూ కెమెరాలకు పట్టుబడ్డారు. మార్కాపురం వైసీపీ ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ స్థానాల్లోని పోలింగ్ బూత్ లను ఆక్రమించుకుని రిగ్గింగ్ కు పాల్పడ్డారు.

తిరుపతి అసెంబ్లీలో అనేక మంది అర్హత లేని ఆటో డ్రైవర్లు దొంగ ఓట్లు వేశారు. తిరుపతి టౌన్ లో టిడిపి నేత పులిగోరు మురళి. పోలింగ్ ఏజెంట్ మరొక మురళిని అక్రమ అరెస్టులు చేశారు. తంబళ్లపల్లెలో వైసీపీ నేతలు విచ్చలవిడిగా దొంగ ఓట్లు వేసుకున్నారు. దీనిపై ఫిర్యాదు చేసిన స్వతంత్ర అభ్యర్ధి అంకయ్య చౌదరిపై దాడి చేశారు.

అనేక మంది మేధావులతో సహా మాజీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎల్.వి సుబ్రమణ్యం సైతం గ్రాడ్యుయేట్ ఎన్నికల అక్రమాలపై లేఖరాశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల అక్రమాలపై సంబంధిత అధికారులకు టిడిపి అనేకమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తిరుపతిలోని ఒక్క చిన్న బడ్డీకొట్టు అడ్రస్ తో 16 మంది గ్రాడ్యేయేట్ ఓటర్లు నమోదు చేశారంటే ఎంత పెద్దస్థాయి లో ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారో అర్ధం చేసుకోవచ్చు. బోగస్ ఓటర్ల జాబితాపై గ్రాడ్యేయేట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్ అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ స్థానిక పోలీసు అధికారుల పైఅధికారుల అనుమతి లేనిదే కేసులు నమోదు చేయడం లేదు. బోగస్ ఓట్లపై ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘానికి ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ చట్టం ప్రకారం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అధికారపార్టీతో కుమ్మక్కుతో గ్రాడ్యుయేట్ ఎన్నికల అక్రమాలపై సమగ్ర విచారణ చేయించండి. ప్రజాస్వామ్యం అపహాస్యం కాకుండా ఎన్నికల పక్రియకు కస్టోడియన్ అయిన తమరు తగు చర్యలు తీసుకోగలరు.

రాబోయే ఎన్నికల్లోనైనా రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘాన్ని ఆదేశించగలరు.

# రాజధాని ప్రస్తావన ఎక్కడ?: పయ్యావుల



ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటాం. ఏడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే, లేకపోతే పదవుల పీకేస్తా అని ముఖ్యమంత్రి, మంత్రుల్ని హెచ్చరిస్తున్నాడు అంటే.. ఆయన భయపడుతున్నట్టే లెక్క అని ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ లెజిస్లేటివ్ కమిటీ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తాల్సిన అంశాలపై చర్చించాము. ప్రజాసమస్యలను రకరకాలరూపాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ అధినేత సూచించారు. పడకేసిన సాగునీటిరంగం, రైతుల కష్టాలు, ప్రజలపైన పడిన పన్నులభారం, యువతకుఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం, మహిళలకు ఇచ్చిన మాటతప్పడం వంటి అంశాలను శాసనసభద్వారా వెలుగులోకి తీసుకు రావాల ని నిర్ణయించాము. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీవర్గాలకు ఈ ప్రభుత్వం చేస్తున్న తీరని అన్యాయాన్నికూడా అసెంబ్లీ లో ఎండగట్టాలని తీర్మానించాము. ముఖ్యమంత్రి జూలైకి విశాఖపట్నం వెళ్తాము అంటున్నారు. గవర్నర్ ప్రసంగంలో రాజధాని అంశమే లేనట్టుగా ఎక్కడా అసలు ఆ ప్రస్తావనే లేదు. ఒక రాజధాని కాదు..మూడు రాజధానులు అన్నారు. తరువాత మరలా మూడు కాదు.. ఒక్కటే అన్నారు. ఇప్పుడు విశాఖే రాజధాని అంటున్నారు. ప్రభుత్వం అసలు రాజధాని విషయాన్ని ప్రస్తావించిందా.. లేదా? ప్రస్తావించినా గవర్నర్ సుప్రీంకోర్టులో ఉన్న అంశంపై తాను మాట్లాడను అన్నారా? ఊరికే ఎక్కడో చీకట్లో మాట్లాడటం దేనికి? బహిరంగంగా అసెంబ్లీలోనే ముఖ్యమంత్రి విశాఖపట్నమే రాజధాని అని ప్రకటించవచ్చు కదా? ఏ శాసనసభలో అయితే మాటతప్పారో అక్కడే చెబితే ఆయన మాటతప్పుతాడో, మడమతిప్పుతాడో తేలిపోతుంది కదా! మంత్రులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 7 ఎమ్మెల్సీ స్థానాలు కచ్చితంగా గెలవాలని చెప్పారు. సొంతపార్టీ ఎమ్మెల్యేలు ఎక్కడ ఆత్మప్రబోధాను సారం ఓటేస్తారో అన్నభయంతో ముఖ్యమంత్రి అలా అన్నారా? లేకపోతే 7 స్థానాలు గెలవాల్సిందే అని, లేక పోతే మంత్రులపదవులు తీసేస్తానని చెప్పడం ముఖ్య మంత్రిలోని అభద్రతాభావానికి నిదర్శనం. 15104 అని గతంలోనే ముఖ్యమంత్రి అన్నారు. అదేవ్యక్తి శాసనసభలో అటుఇటూ మారితే ఆటోమేటిగ్గా వారిపదవులు రద్దైపోవాలని కూడా అన్నారు. ఈ ఓటింగ్ కు ముందే అన్నమాట ప్రకారం ముఖ్యమంత్రి డీమ్డ్ టూ బీ డిస్ క్వాలిఫైడ్ చేయగలరా? 4గురో, 5గురో ఎంతమంది ఉంటే అంతమందిని డిస్ క్వాలిఫై చేస్తే సరిపోతుంది కదా! ఆత్మలు చెప్తే వినేది మేంకాదు. ముఖ్యమంత్రే. పోలవరం ఎత్తు తగ్గించాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. కేంద్రం ఆ ఆలోచన చేస్తుంది..మీరు ఎక్కడా తలవంచవద్దు అని ఒక ఆత్మ మాట్లాడినట్టు ఇప్పుడే టీవీల్లో చూశాము. అలా ఆత్మలు చెప్పేది వినేవారు కాబట్టే ఆత్మప్రబోధానుసారం ఓట్లేస్తారని అంటున్నారని ఎద్దేవా చేశారు.

# తప్పుదోవ పట్టించేలా గవర్నర్ ప్రసంగం



వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని అసెంబ్లీ ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగంలో వాటి ప్రస్తావన లేదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గవర్నర్ ప్రసంగం మొత్తం రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉందన్నారు. గవర్నర్ ప్రసంగం మొత్తం పూర్తి అసత్యాలు, అవాస్తవాలతో సాగిందని తెలిపారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు, గవర్నర్ ప్రసంగానికి చాలా తేడా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మూసేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్య గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రాజధాని అంశంపై బహిరంగంగా ప్రకటనలు చేసిన వైసీపీ ప్రభుత్వం వాటి గురించి గవర్నర్ ప్రసంగంలో ఎందుకు ప్రస్తావించలేదన్నారు. రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్తో ముఖ్యమంత్రిని పొగిడించుకోవడం ఏమిటన్నారు. గవర్నర్ ముఖ్యమంత్రిని పొగిడించుకుని గవర్నర్ స్థాయిని వైఎస్సార్సీపీ ప్రభుత్వం తగ్గించదన్నారు. స్పీకర్ కార్యాలయంలో గవర్నర్ వేచి ఉండేలా చేశారని ఇది అసెంబ్లీ సభా నిబంధనలకు విరుద్ధమని ఆయన చెప్పారు. సుప్రీంకోర్టు న్యాయవాదిగా చేసిన గవర్నర్తోనూ ప్రభుత్వం అసెంబ్లీలో అసత్యాలను చెప్పించిందని అన్నారు.


NRI TDP Cell
TDP EMPOWERMENT CENTRE
డిజిటల్ మార్కెటింగ్‌లో ఉచిత శిక్షణ
మంగళగిరిలో నెలకు కనీసం Rs.12,000/- నుండి Rs.15,000/- జీతం.
మీ టాలెంటును బట్టి మరింత సంపాదించుకునే అవకాశం
అర్హత ఏదైనా డిగ్రీ
శిక్షణ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరి
(కోర్సు 20 మార్చి, 2023 నుండి ప్రారంభం)
గమనిక అవసరమైన వారికి
కమ్యూనికేషన్ స్కిల్స్ పై ఉచిత శిక్షణ
CADRE WELFARE 2.0
ఆసక్తిగలవారు వారి బయోడేటాను
+91 79950 14506, 89506 74837 లకు వాట్సప్ పంపండి
Helpline : +91 86453 50888 | Email : info@nritdp.com | Website : www.nritdp.com

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి చేసిన నియంత పాలనపై పలువురు పెదవి విరిచారు. పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు ఎన్నిక ఖాయం.
- ద్వారపురెడ్డి దినేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ



## ఎమ్మెల్సీ ఎన్నికల వైసిపికి కనువిప్పు కావాలి: కోండ్రు మురళీమోహన్



నిరంకుశంగా పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫలితాలు కనువిప్పు కావాలని మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన భార్య శ్రీలక్ష్మితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుత పాలనా విధానంలో మార్పు తీసుకు రావాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ చర్యలకు గుణపాఠం చెప్పడానికి ప్రభుత్వ ఉద్యోగులకు, పట్టభద్రులకు ఈ ఎన్నికలు ఓ మంచి అవకాశం అన్నారు. సీఎం జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేసి, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు ఘన విజయం తప్పదన్నారు. ఈయనతో పార్టీ నాయకులు ఉన్నారు.

## సీఎం జగన్ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారు : బండారు సత్యనారాయణ



సీఎం జగన్ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ధ్వజమెత్తారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ "సీఎం జగన్ స్వార్థం కోసం ప్రజలను, ఉద్యోగులను జైలుకు వెళ్లే పరిస్థితి తీసుకువస్తున్నారని. దొంగ ఓట్లపై టీడీపీ ఫిర్యాదు చేసినా విచారణ జరిపించలేదని ఆయన అన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట వినలేదని ఇద్దరు డీఈవోలను బదిలీ చేయించారని, భవిష్యత్‌లో అధికారంలోకి వచ్చేది టీడీపీనే. అవకతవకలకు పాల్పడిన ఏ ఉద్యోగిని విడిచిపెట్టేది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ ఓట్లు చేర్చిన చోట రీపోలింగ్ జరగాలని, ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత విలువ ఉందని, ఎన్నికల సమయంలో ఉత్తరాంధ్ర వాసి కానీ వైవీ.సుబ్బారెడ్డిని విశాఖలో ఎందుకు ఉంచారని ఆయన ప్రశ్నించారు. సీపీ శ్రీకాంత్, కలెక్టర్ మల్లికార్జున ఏం చేస్తున్నారని, కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని, మార్గదర్శిపై తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. అనేక అవార్డులు అందుకున్న రామోజీరావును ఇబ్బందులు పెడుతున్నారని " అని బండారు సత్యనారాయణ మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.

## టిడిపికే అనుకూలంగా ఓటింగ్ సరళి : కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు

పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ సరళి టీడీపీ బలపరిచిన వేపాడ చిరంజీవిరావుకు అనుకూలంగా ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు అన్నారు. సోమవారం ఆయన రేగిడిలో పట్టభద్రుల ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడా రు. వైసీపీ ఈ ఎన్నికల్లో ఎన్ని అక్రమాలకు పాల్పడినా పట్టభద్రులు లొంగలే దని, ఇది ప్రజాతీర్పుగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. స్థానిక ఎమ్మెల్యేకు కౌంట్ డౌన్ మొదలైందన్నారు. ఉపాధ్యాయులు, నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు, ఉద్యోగులు జగన్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారన్నారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి అశోక్‌కుమార్, పార్టీ నాయకులు గురవాన రమేష్, పైల వినయ్ తదితరులు ఉన్నారు.

## ప్రజల్లో మార్పు కనిపిస్తోంది : కోళ్ల లలితకుమారి



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గం నుంచి సుమారు 77 శాతం ఓటింగ్ పోలైందని, ఈ ఓటింగ్ శాతాన్ని బట్టి ప్రజల్లో వచ్చిన మార్పు కనిపిస్తోందని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఎల్.కోటలోని ఆమె స్వగృహం వద్ద సోమవారం విలేకర్లతో మాట్లాడారు. ఉపా?ధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులు, ప్రజలు, కర్యకర్తలు, నేతలు అందరూ కష్టపడి, చాలెంజ్‌గా తీసుకుని ఓటింగ్ శాతాన్ని పెంచి చిరంజీవి విజయానికి పునాదులు వేసినం దుకు ప్రతి ఒక్కరికీ ధన్యవా దాలు చెబుతున్నానన్నారు. వేపాడ చిరంజీవి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని, ఈ ఎన్నికల ద్వారా వైసీపీపతనం ప్రారంభమైందని ఆమె తెలిపారు. దొంగ ఓట్లను ఎన్నికల కమిషన్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీసం ఆరో తరగతి పాస వ్వని వ్యక్తులు కూడా ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చారని ప్రసార మాధ్యమాల్లో హల్‌చల్ చేయడం దురదృష్టకరమన్నారు. తమిళనాడు నుంచి వచ్చి కూడా ఓట్లు వేయడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ వీటిపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## చిరంజీవిరావు విజయం తథ్యం : కిమిడి కళా వెంకటరావు



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తాము బలపరిచిన వేపాడ చిరంజీవిరావు గెలుపు తథ్యమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకటరావు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఎచ్చెర్లలో టీడీపీ శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తే చిరంజీవిరావుకు అత్యధిక మెజార్టీ వచ్చే అవకాశం ఉందన్నారు. వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు యువకులు, ఉద్యోగులు, మహిళలు మానసికంగా సిద్ధమై తమ అభ్యర్థికి ఓటు వేశారని తెలిపారు. జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు బెందు మల్లే శ్వరరావు, పార్టీ నేతలు వావిలపల్లి రామకృష్ణ, అన్నెపు భువనేశ్వరరావు, పైడి ముఖలిం గం, సంధ్యా గజపతి, గాలి వెంకటరెడ్డి, గట్టెం శివరామ్, బోర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు మంచి స్పందన : బంగార్రాజు

నెల్లిమర్ల నియోజకవర్గం నాలుగు మండలాల ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని సంఘాల నుంచి మంచి స్పందన లభించిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. మండల కేంద్రంలో ఎన్నికల అనంతరం ఆయన మాట్లాడారు. పోలింగ్ సజావుగా జరిగేలా చూసిన పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభించిన కక్ష సాధింపు చర్యలు, ప్రజా వ్యతిరేక విధానాలకు ఈ ఎన్నికలు మంచి గుణపాఠం నేర్పుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లె భాస్కరరావు, విజయనగరం పార్లమెంటరీ కార్యదర్శి పాణిరాజు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు పాణిరాజు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడి కత్తి కేసు విచారణకు హాజరు కావాలని సీఎం జగన్‌కు ఆదేశం

కోడి కత్తి కేసులో వచ్చే నెల 10వ తేదీన విచారణకు రావాలని ఎం ఐ ఏ కోర్టు ముఖ్యమంత్రి జగన్ ను ఆదేశించింది. సీఎంతో పాటు ఆయన పిఏ నాగేశ్వర్ రెడ్డి కూడా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. విజయవాడ ఎన్ఐఏ కోర్టులో కోడి కత్తి కేసు విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కేసులో కోడి కత్తి, మరో చిన్న కత్తి, పర్సు, సెల్ ఫోన్ లు పోలీసులు కోర్టుకి అప్పగించారు. ఈ కేసులో ఎయిర్పోర్టు చారిటీ కమాండర్ దినేష్ ను కోర్టు విచారించింది. తదుపరి విచారణ మార్చి 10వ తేదీకి వాయిదా వేసింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ఏఒక్కహామీని జగన్ నెరవేర్చలేదు. ఉర్దూ పాఠశాలల్లోని టీచర్లకు ప్రభుత్వం జీతాలివ్వడంలేదు. రాష్ట్రంలో రెండో అధికారిక భాష ఉర్దూను వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం గౌరవించడంలేదు.

-జి దీపక్‌రెడ్డి, టిడిపి ఎమ్మెల్సీ

# జగన్‌పాలనలో ప్రజలు అవస్థలు

– 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆదిరెడ్డి వాసు



జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలంతా నానా అవస్థలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక 23వ డివిజన్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సదరు డివిజన్ మాజీ కార్పొరేటర్ యిన్నమూరి రాంబాబు ఆధ్వర్యంలో డివిజన్ కమిటీ సభ్యుల నేతృత్వంలో నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాలనలో అన్ని రకాలుగా కష్టాల్లో ఉన్న రాష్ట్రం బాగుపడి యథాస్థితికి చేరుకోవాలంటే అది కేవలం చంద్రబాబు నాయుడి పాలనతోనే సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత రోజురోజుకు పెరిగిపోతోందని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు. ఈ మూడున్నరేళ్లలో జగన్ ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయంపై రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. మూడున్నరేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచినట్టు చెప్పారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ మళ్లీ బాగుపడాలంటే అంతా కలిసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు. అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిమిల్లి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



తెలుగుదేశం పార్టీ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వినూత్నంగా చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా తణుకు నియోజకవర్గ మాజి శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తణుకు మండలం మహాలక్ష్మి చేరువు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శాసనసభ సమావేశాలకు వెళ్లే ముందు పార్టీకి చెందిన శాసనసభ, శాసనమండలి సభ్యులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు.

## జగన్ పాలనలో మైనారిటీలకు ఒరిగిందేమి లేదు: నసీర్ అహ్మద్



ముఖ్యమంత్రి జగన్, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా తాడేపల్లిప్యాలెస్‌లో ముస్లింమత పెద్దలతో జరిపిన ఉత్తుత్తి సమావేశంతో మైనారిటీలకు ఒరిగేదేమీలేదని, ముస్లింలకు చంద్రబాబు చేసిన మేలు, మంచితో పోలిస్తే, జగన్ వారికి చేసింది శూన్యమని టీడీపీ జాతీయఅధికారప్రతినిధి మహ్మద్ నసీర్ అహ్మద్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "అధికారంలోకి వచ్చిన 40నెలల్లో అధికారమదంతో, అహంకారంతో ముస్లింమైనారిటీలను దారుణంగా వేధించి బలితీసుకున్న జగన్, ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంలో వారిని వంచించడానికి కొత్తనాటకానికి తెరలేపాడని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీలకోసం ఎన్నో ప్రత్యేక పథకాలు అమలుచేశారని ఆయన అన్నారు. ఉన్నతవిద్యకోసం మైనారిటీ యువతను విదేశాలకు పంపారు. రంజాన్ తోఫా, దుకాన్-మకాన్, దుల్హన్, షాదీముబారక్ పథకాలతో పాటు పేదముస్లింలను ప్రభుత్వఖర్చుతో హజ్ యాత్రకు పంపారని, కడపనగరం లోని కమలాపురం నియోజకవర్గంలో 13ఎకరాల్లో రూ.29కోట్లతో టీడీపీప్రభుత్వం హజ్ హౌస్ ని నిర్మించిందని, చంద్రబాబు ప్రభుత్వం నిర్మించిన హజ్ హౌస్ లోని మసీదులో కనీసం ఒకచిన్నలైట్ ని కూ డా మైనారిటీ వ్యవహారాలశాఖ మంత్రి అంజాద్ బాషా ఏర్పాటు చేయలేకపోయారని ఆయన దుయ్యబట్టారు. కరోనా సమయంలో అక్కడపడిఉన్న గ్లౌజ్ లు, మాస్క్ లను కూడా నేటికీ ప్రభుత్వం తొలగించి, హజ్ హౌస్ ని శుభ్రపరచలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం : పల్లె



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను కార్యకర్తలు, నాయకులు సమష్టి కృషి చేసి విజయవంతం చేద్దామని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిపేర్కొన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో పల్లె మాట్లాడుతూ ఈనెల 21న యుగవళం పాదయాత్ర ముత్యాలచెరువు చేరుకుంటుందని, అక్కడకు భారీగా వెళ్లి ఘనంగా స్వాగతం పలకాలన్నారు. అదేరోజు రాత్రి పుగలంపల్లిలోకానీ, మిట్టపల్లిలోకానీ బసచేసే అవకాశముందన్నారు. తరువాత 22, 23, 24 తేదీల్లో పండుగ సందర్భంగా పాదయాత్ర ఉండదన్నారు. 25న ఓడీసీ మండలం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ పాదయాత్రలో ప్రధానంగా యువత ప్రారంభం నుంచి చివరి వరకు వెన్నటి ఉండాలన్నారు. జెండాలు, టీషార్టులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయేలా పాల్గొన్నాలన్నారు. ఈనెల 21న నారా లోకేష్ యుగవళం పాదయాత్రలో భాగంగా రాత్రి బస చేయడానికి రెండు ప్రాంతాల్లో మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు.

## రాష్ట్రంలో టిడిపి గెలుపు ఖాయం : షాజహానబాషా

రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే షాజహానబాషా అన్నారు. ఇటీవల యువగళం పాదయాత్రలో నారాలోకేశ సమక్షంలో టీడీపీలో చేరిన షాజహానబాషా మాట్లాడుతూ నాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రజలు అన్నివిధాలా విసుగు చెందారన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపునకు కలిసికట్టుగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు విజ యకుమార్‌గౌడ్, మాజీ జేడ్పీటీసీ శివశంకర్, నాయకులు సీతప్ప, కృష్ణంరాజు, ప్రశాం తరెడ్డి, శ్రీనాథ్, శ్రీనివాసులు, శివ, చిన్నస్వామి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



> చివరి బడ్జెట్ సమావేశాల్లోనైనా స్పీకర్ తీరు మారాలి. నాలుగేళ్లుగా శాసనసభ నిర్వహణ చూస్తే బాధేస్తోంది. ప్రతిపక్షాలను గుర్తించడం లేదు. రాష్ట్రంలోని 17 ప్రధాన సమస్యలపై చర్చ జరగాలి.
>
> – అచ్చెన్నాయుడు, రాష్ట్ర టీడీపి అధ్యక్షుడు



ఢిల్లీలో కుటుంబ సభ్యులతో తనను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపి కేశినేని నానిని సాదరంగా ఆహ్వానించి నూతన దంపతులు శ్వేత, రఘులను ఆశీర్వదించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని నాని దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బచ్చుల అర్జునుడు సంతాప సభ



జిల్లా పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు, క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు స్వర్గీయ బచ్చుల అర్జునుడు గారి సంతాప సభ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం గారి ఆధ్వర్యంలో, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత బచ్చుల అర్జునుడు గారి చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం గారు, పోలీట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వర గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కోశాధికారి శ్రీరామ్ తాతయ్య గారు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నెట్టెం రఘురాం గారు మాట్లాడుతూ బచ్చుల అర్జునుడు పార్టీకి అంకితభావంతో, క్రమశిక్షణతో పనిచేసిన వ్యక్తి అని, అర్జునుడితో నాకు మంచి సన్నిహిత్యం, స్నేహభావం ఉందన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడు అర్జునుడు అన్నారు. మున్సిపల్ ఛైర్మన్గా, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పార్టీ అధ్యక్షులుగా, శాసనమండలి సభ్యులుగా, క్రమశిక్షణ సంఘం అధ్యక్షులుగా, గన్నవరం ఇన్చార్జిగా ఎనలేని సేవలో పార్టీకి అందించారు అన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉండగా వీరోచితంగా పోరాడిన నాయకుడు బచ్చుల అర్జునుడు ని, ఉమ్మడి జిల్లాలో సైకిల్ యాత్ర, పాదయాత్రలో కీలకపాత్ర పోషించారు అన్నారు. శాసనమండలిలో ప్రజల సమస్యలపై ఆయన పోరాటపటీమ మరువలేనిది అన్నారు. క్రమశిక్షణ సంఘం చైర్మన్గా చంద్రబాబు గారి ఆదేశానుసారం పార్టీకి బాధ్యతగా పనిచేసిన వ్యక్తి అని, జగన్ రెడ్డి పరిపాలనలో గత నాలుగు సంవత్సరాల నుండి ప్రజా వ్యతిరేక విధానాలపై, తనదైన శైలిలో ప్రభుత్వాన్ని ఎండగడుతూ, ప్రజల మధ్యలోనే ఉంటూ, ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి అని, అటువంటి నాయకుడు ఈరోజు మన మధ్యలో లేకపోవడం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బచ్చుల అర్జునుడు పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడని, అందుకే బచ్చుల అర్జునుడు మరణానికి చంద్రబాబు గారు తీవ్ర కలత చెంది, పాడే మోసి, అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఆ కుటుంబానికి అండగా ఉండి, ధైర్యం చెప్పారని అన్నారు. బలహీన వర్గాల నాయకుడు అర్జునుడు గారిని, జిల్లా అధ్యక్షునిగా పార్టీ నాయకులను ఏకతాటిపై తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని, అటువంటి వ్యక్తి మరణం పార్టీకి తీరనిలోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



రాష్ట్రానికి ఇదేం కర్మ లో భాగంగా 62వ డివిజన్ ఎల్ బి ఎస్ నగర్ చర్చి సెంటర్ బ్యాక్ సైడ్ నుంచి రెడ్డి గారి కొట్టు వరకు కార్యక్రమం జరిగింది. జగన్ పరిపాలనపై అసహనం వ్యక్తం చేస్తూ చంద్రబాబు పరిపాలన కోరుకుంటూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇందార్జ్ ఆరుమల్ల గోపి రెడ్డి పర్యవేక్షణలో డివిజన్ ప్రెసిడెంట్ తొట్టెంపూడి ఉదయ శంకర్ సహకారంతో డివిజన్ సెక్రెటరీ బీర బోయిన రాజా, ఓర్సు రమణమ్మ, జగడం రమాదేవి, వరలక్ష్మి, ఎస్తేరు, మనీ, రాం బాయ్ అమ్మ, గోసుల రవి, గుండ్లపాక శ్రీకాంత్, 62వ డివిజన్ మీడియా కోఆర్డినేటర్ మంగరాజు, సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన

రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి అనే రాక్షసుడి పాలన సాగుతోందని, ఆ పాలన అంతం కావాలని, రామరాజ్యం లాంటి చంద్రబాబు పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలుగు మహిళ విజయవాడ పార్లమెంట్ ఉపాధ్య క్షురాలు రాయిరంగమ్మ పేర్కొన్నారు. రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగాలని, చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని, మహిళలకు రక్షణ కావాలని మండపేట నుంచి అమరావతి వరకు వల్లూరు శ్రీవాణి చేస్తున్న పాదయాత్ర సోమవారం తూర్పు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. శ్రీవాణికి టీడీపీ తూర్పు నియోజకవర్గం తర ఫున భారీ సంఖ్యలో మహిళలు బెంజిసర్కిల్ ఆంజనేయస్వామి గుడి వద్ద రాణి గారితోట గుడివద్ద స్వాగతం పలికారు. బెంజిసర్కిల్ ఆంజనేయస్వామి గుడివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## 253వ రోజు అన్న క్యాంటీన్

జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్యఅధ్వర్యంలో నిర్విరామంగా 253 రోజులుగా అన్న క్యాంటీన్ కొనసాగుతోంది. మంగళవారం అన్న క్యాంటీన్లో 631 మంది భోజనం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మేక వెంకటేశ్వర్లు ,మైనేని రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొర్ర కూటి సైదులు , కర్ల జోజి, శివ,షేక్ ఇంతియాజ్ , కంచెటి గోపి, కొండేటి గోపి, ఆళ్ల వీరబాబు ,పల్లెలపటి సత్య శ్రీనివాసరావు, బోనగిరి కరుణాకర్, గంజి కొండ, వేట వెంకయ్య,సర్వేపల్లి శ్రీను, స్టాప్ వారేడ్ల జయ రెడ్డి,, షేక్ నాగులుమీర, వేణు,సైదా పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిపై సమీక్ష

ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారిని కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ మండల టిడిపి నేతలు సమిష్టిగా కృషి చేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో మరింత పటిష్టంగా కృషి చేసి గ్రామస్థాయి నుండి ప్రజల్లో తిరుగుతూ గ్రామ సమస్యలపై పోరాటం చేయాలనీ అలాగే తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు.

## విజయవాడ కార్పొరేషన్ బడ్జెట్ అంకెల గారడి

విజయవాడలో నగర కార్పొరేషన్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్ప ఏమాత్రం ప్రజలకు ఉపయోగపడేది కాదని తెలుగుదేశం పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్, పార్టీ పార్లమెంట్ కార్యదర్శి కొట్టేటి హనుమంతరావు విమర్శించారు. నగర ప్రజలపై భారాల మీద భారాలను మోపుతూ ఏ రూపంలో పనులు వసూలు చేయాలి అనేటువంటి ఆలోచన తప్ప ప్రజా సంక్షేమాన్ని నగర అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోని అధికార పక్షం తీవ్రమైనటువంటి అవినీతిలో కూరుకు పోతుందని ఆయన విమర్శించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# దక్షిణ కోస్తా



ఓటింగ్ శాతం పెంచాల్సిన పోలీసులు ఓటర్‌లను గెట్ ఔట్ అంటున్నారు. న్యాయం కోసం వాడాల్సిన చట్టాన్ని సీఐ తన వ్యక్తిగత స్వార్ధం కోసం వాడుకున్నారు. కనీస భాద్యత కూడా చూపించడం లేదు.

– పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, టీడీపీ ఇంచార్జి

## రీపోలింగ్‌కు అధికారుల ఆదేశాలు

ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల్లో తిరుపతి నగరంలో ప్రిసైడింగ్ అధికారులు 229 ( ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, చిన్నబజారు వీధి), 233 ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సత్యనారాయణ పురం) పోలింగ్ కేంద్రాలలో రీపోలింగ్‌కు ఆదేశించారు. ఏపీ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రీపోలింగ్‌కు అధికారులు ఆదేశాలు ఇచ్చారు.

## అడ్డుకున్న అజీజ్‌పై కేసులు పెట్టడం దారుణం



బూత్ ల విభజనలో గందరగోళ పరిస్థితులు ఏర్పడడంతో జీద రవిచంద్ర అబ్దుల్ అజీజ్ లు పరిశీలిస్తున్న సమయంలో సిఐ నాయక్ రావడంతోనే మరిన్ని గందరగోళ పరిస్థితులు సృష్టించారని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి సాజిర్ ఖాన్ అన్నారు. నెల్లూరు నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి సాజిర్ ఖాన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాజిర్ ఖాన్ మాట్లాడుతూ గత 15 రోజుల నుంచి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమై విరోచితంగా పనిచేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియలో అబ్దుల్ అజీజ్ పై కేసు అని వార్తాపత్రికలో చూడడం దురదృష్టకరమైన వార్త అన్నారు. ఆయనపై 290, 353 సెక్షన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయటం దారుణమని అక్కడ జరిగిన సంఘటనకు ప్రత్యక్ష సాక్షి నేనే కాబట్టి మీడియా ముందుకు వచ్చానని తెలిపారు.ఉన్నత విద్యావంతులను బెదిరించడాన్ని ఖండించిన అబ్దుల్ అజీజ్ పై కేసు పెడితే బెదిరించిన సిఐ పై ఎన్ని కేసు పెట్టాలని ప్రశ్నించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా. నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు



కోవూరు నియోజకర్గంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల ప్రచారం కోసం టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపుకోసం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు కష్టపడి పనిచేసిన మండలపార్టీ అధ్యక్షులకు, క్లస్టర్ ఇంచార్జిలకు, పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు కోవూరు టిడిపి ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ ఎన్నికల్లో ఓటు హక్కు ఉపయోగించుకుని ప్రభుత్వ వైఖరి మీద నిరసన వ్యక్తం చేసిన వారికి కంచర్ల శ్రీకాంత్ గెలుపుకోసం ఓటు వేసిన ప్రతీ ఒక్కరికీ దన్యవాదాలు తెలిపారు. ఆస్కార్ అవార్డ్ గెలుచుకున్న నాటు నాటు పాట యూనిట్ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## చిరంజీవిని పరామర్శించి, ఆర్థికసాయం అందించిన టిడిపి నేతలు



చీమకుర్తి పట్టణం క్రిస్టియన్ పాలెంకు చెందిన పాటిబండ్ల చిరంజీవి కూలి పని చేసుకుంటూ. ఇటీవలే కరెంటు షాక్ తగిలి గాయపడడంతో పట్టణ టీడీపీ నాయకులు యూనిట్ ఇంచార్జిలు కాట్రగడ్డ రమణయ్య యడ్లపల్లి రామబ్రహ్మం పరామర్శించి టీడీపీ తరుపున 50,000 రూపాయలను సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి శ్రీ.బి.ఎన్.విజయ్ కుమార్ చేతులు మీదగా వారికీ ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అని ఇంచార్జి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్.టౌన్ పార్టీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు,మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు రావిపాటి రాంబాబు ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుముల్లా గంగాధరావు , ఉన్నం సుబ్బారావు , శ్రీనివాసరావు,పాటిబండ్ల బిక్షాలు. కర్ల ప్రసాద్. తప్పెట సుబ్బయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డిదే విజయం : తిప్పేస్వామి



ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి విజయం సాధిస్తాన్నారని ,తెదేపా రాష్ట ఉపాధ్యక్షులు. మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి తెలిపారు. మంగళవారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటు అడిగే హక్కు లేదన్నారు. అనంతరం పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు సద్వినియోగం చేసుకున్నటువంటి పట్టభద్రులు టీచర్లు ,బెంగళూరు నుండి వచ్చినటువంటి వలస ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి

–తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణ రెడ్డి



పత్తిని ప్రభుత్వం సీసీఐ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేయాలని తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం ఆలూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేకపోవడం తో తీవ్ర నిరాశకు గురి అవుతున్నారన్నారు. అకాల వర్షాల వల్ల పత్తి తీవ్రంగా నష్ట పోయారు. శనగలను కూడా రైతు భరోసా కేంద్రాల్లో నామ మాత్రంగా కొనుగోలు చేస్తున్నారన్నారని .పూర్తి స్థాయిలో రైతులు పండించిన శనగలను ప్రభుత్వం కొనుగోలు చేయాల ని డిమాండ్ చేశారు. ఆర్థికంగా చితికి పోయిన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే రైతులకు సేద్యం భారంగా మారి క్రాప్ హాలిడే ప్రకటించే అవకాశం ఉందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేక ఆలూరు ప్రాంతంలో బ్రతుకు దెరువు కోసం రైతులు వలసలు వెళ్తున్నారన్నారు. వేసవి సమీపిస్తుండటంతో త్రాగు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చెప్పట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో కుందన గుర్తి సర్పంచ్ పురుషోత్తం, టీఎన్టీయుసి జిల్లా నాయకులు నాగరాజు ,పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్. మాజీ సర్పంచ్ వెంకటేష్,టీడీపీ నాయకులు జిలాని,తెలుగు యువత నాయకులు ఉరుకుంద,ఈరన్న, పాల్గొన్నారు.

## వైవీ సుబ్బారెడ్డి ఎన్నికల కోడ్ ఉల్లంఘన: పల్లా శ్రీనివాస్



ఉమ్మడి విశాఖ. విజయనగరం జిల్లాల వైసీపీ సమన్వయకర్త, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. స్థానికేతరుడైన ఆయన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా విశాఖలోనే ఉండడం, పైగా పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించడం వివాదాస్పదమైంది. అయితే, సుబ్బారెడ్డి కోడ్ ఉల్లంఘనపై టీడీపీ నేత పల్లా శ్రీనివాసరావు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/

సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న మూడు రాష్ట్రాల అంశంపై వైసీపీ నేతలు బహిరంగంగా మాట్లాడుతుంటారు మరి ఆ అంశాన్ని గవర్నర్ ప్రసంగంలో ఎందుకు పెట్టించలేదు.
– టీడీపీ నేత పయ్యావుల కేశవ్



## మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలి: మాదినేని



ఛాంబర్ నాదే, టేబుల్ నాదే, మాటలు మాత్రం నావి కాదని బరితెగించి మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ తాజాగా మంత్రి ఉషశ్రీ చరణ్ తన ఇంట్లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే విషయంలో జాబితాలు పరిశీలిస్తున్న సందర్భంగా వచ్చిన ఓ వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ కావడంతో తెదేపా నేతలు కూడా స్పందించి మంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉషశ్రీ చరణ్ మీడియాతో మాట్లాడుతూ టేబుల్ నాదే ఛాంబర్ నాదే కానీ మాటలు మాత్రం కాదని బరితెగించి మాట్లాడటం చూస్తుంటే బరితెగించి మాట్లాడటం వైకాపా మంత్రులకే సాధ్యమవుతుందని ఉమామహేశ్వర నాయుడు ఎద్దేవా చేశారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ముఖ్యమంత్రి ఉషశ్రీ చరణ్ ను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని లేకుంటే గవర్నర్ జోక్యం చేసుకుని వెంటనే ఆమెను తొలగించాలని ఉమా మహేశ్వర నాయుడు డిమాండ్ చేశారు. లేకుంటే మంత్రి ఏమైనా ఆత్మలతో మాట్లాడిస్తుందా అనే అనుమానం తమకు కలుగుతుందని ఈ విషయంలో బీసీ మంత్రి అనే విషయం ఎందుకు తీసుకువస్తుందని ఆయన ప్రశ్నించారు.

## తిరుపతిలోని అన్ని బూతుల్లో రీపోలింగ్ జరిపించాలి: సప్తగిరిప్రసాద్



తిరుపతిలోని అన్ని బూతుల్లో రీపోలింగ్ జరిపించాలని. కానీ ఎన్నికల సంఘం మాత్రం కేవలం రెండు బూతులకే రీపోలింగ్ పరిమితం చేయటం దారుణమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరిప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన మండలి ఎన్నిల్లో ఓటమి భయంతో వైసీపీ నాయకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ మేరకు తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తిరుపతి వేధికగా వైసీపీ నేతలు బరితెంగించి భారీగా దొంగ ఓట్లను చేర్పించారని ధ్వజమెత్తారు. నిస్సిగ్గుగా అనర్హులను పట్టభద్రుల ఓటర్లుగా చేర్చి గెలవాలనుకోవడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఇన్ని రకాల అక్రమాలకు పాల్పడిందంటేనే నైతికంగా ఓడిపోయినట్లేనని ఆయన వాఖ్యానించారు. తిరుపతి పుణ్యక్షేత్రం వైసీపీ నాయకులు చేసిన దాడితో రక్తక్షేత్రంగా మారిపోయిందని, తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అధికారపార్టీ నాయకులకి పోలీసులు దాసోహం కావడంతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందన్నారు. స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిపించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. కనీసం పదో తరగతి కూడా పాస్ కానీ వాళ్లను నకిలీ ఓటర్లుగా నమోదు చేయించి, వందలాది ఓట్లు వేయించడం, అడ్డుకున్న టీడీపీ ఎజెంట్లపైనే పోలీసులు తిరిగి కేసులు పెట్టడం దుర్మార్గమని సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు.

## మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను వైసిపి అమలు చేయాలి

ముస్లిం మైనార్టీలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అమలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. అప్పుడే ఈ ప్రభుత్వం ముస్లిం ప్రజాపక్షపాత ప్రభుత్వం అని ప్రకటించుకోవాలని పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ అన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం మత పెద్దలతో సమావేశమైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముస్లింలకు ఏ ప్రభుత్వం చేయనంతగా మేము చేశామని చెప్పటం విడ్డూరంగా ఉందని. ఎన్నికల్లో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన అంశాలు ఏవి అమలు చేయలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికారం లో రాగానే ముస్లింలకు సబ్ ప్లాన్ ప్రకటిస్తామని. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి వడ్డీ లేకుండా ఐదు లక్షల వరకు రుణాలు ఇస్తామని. ముస్లిం ఆడపడుచులకు దుల్హన్ పథకం కింద లక్ష రూపాయలు ఇస్తామని. 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని. మైనార్టీ మహిళలకు చంద్రన్న బీమా కింద ఐదు లక్షల వరకు అందిస్తామని. మౌజన్ ఇమామ్ లకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ళు కట్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని గుర్తు చేశారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పేదలు ఆనందంగా పండగ జరుపుకోవాలని రంజాన్ తోఫా. మైనార్టీల ఆడపిల్లలు పెళ్లిళ్లకు 50 వేల తో దుల్హన్ పథకం. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయల సబ్సిడీతో రెండు లక్షల వరకు రుణాలు. విదేశీ విద్య కింద 15 లక్షల రూపాయలు. ముస్లిం ఆడపడుచులకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలు పెట్టి ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ. మౌజన్ ఇమామ్లకు గౌరవ వేతనాలు. మసీదు మరమ్మతులకు నిధులు. ఖబరస్థాన్ ల ఆధునీకరణకు 15 లక్షల రూపాయలు ఇచ్చి అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది. కడపలో 25 లక్షల రూపాయలు వెచ్చించి హజ్ భవనం కడితే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని ముస్లిం ప్రజానీకానికి అందించడం చేత కాలేదు. ముస్లిం మైనార్టీల సంక్షేమం గాలికి వదిలేసి ముస్లిం మైనార్టీలపై దాడులు ఎక్కువ అవుతున్నా నియంత్రణ చర్యలు లేవు. ముస్లిం మైనార్టీలకు అధిక శాతం పదవులు ఇచ్చామని చెప్పి మైనార్టీలపై దాడులు చేస్తారా? నంద్యాలలో సలాం కుటుంబం సామూహిక బలవన్మరణం. మిస్బా ఆత్మహత్య నరసరావు పేటలో ఖలీల్ హత్య దాచేపల్లి లో అల్లిసా బలవన్మరణం, ఇంకా పలుచోట్ల మైనార్టీలపై దాడులు వీరి వెనక ఎవరున్నారు అనేది ముస్లిం మైనార్టీ సమాజానికి ఇప్పటికే అర్థమైందని తగిన సమయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉప ముఖ్యమంత్రిగా పిలవబడుతున్న మైనార్టీ మంత్రి అంజాద్ భాషా ముస్లిం మైనార్టీలకు 21 వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించి అమలు చేసామని చెప్పటం ముస్లిం మైనార్టీలను మోసం చేసినట్లేనని అన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



### పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం, గార్లదిన్నె మండలం, కోటంక గ్రామంలో నివాసంఉంటున్న జిన్నె శంకరయ్య కుమారుడు ఎర్రి స్వామి వివాహంకు రూ.10000 ఆర్థిక సహాయం చేసిన నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి గారు.ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం. వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు కోటంక మాజీ మండల కన్వీనర్ జయరాం మరియు రమణ గోపాలు ఆంజనేయులు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



### పెనుకొండలో కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని సవితమ్మ కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్ కొనసాగుతోంది. మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి సవితమ్మ ఐదు రూపాయలకే పేదలకు కడుపునిండా భోజనంను వడ్డించారు. గత నెల రోజులుగా అన్న క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నారు.

### వైసీపీకి గుణపాఠం తప్పదు: పాలకుర్తి

వైసీపీకి గుణపాఠం తప్పదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. సోమ వారం ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించారు. వారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి గెలుపు ఖాయమైందని అన్నారు. మూడు జిల్లాల్లో టీడీపీ గెలుపు ఖాయమైనట్లేనని అన్నారు. సోమవారం పంకజ్ లాడ్జిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసి భయపెట్టినా. ఓటుకు డబ్బులు పంచినా పట్టభద్రులు లొంగక. టీడీపీ అభ్యర్థి రామగోపాల్‌రెడ్డికి ప్రాధాన్యత ఓటు వేశారన్నారు. రాత్రనక. పగలనక ఓటర్లకు డబ్బులు పంచుతూ పట్టభద్రులను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేసినా ఫలించలేదన్నారు. త్వరలో ఓట్ల లెక్కింపులో టీడీపీ గెలుపు తథ్యమని అన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఉన్నతాధికారిగా, టీడీపీ నేతగా, మంత్రిగా విజయరామారావు గారి సేవలు చిరస్మరణీయం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



# మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలి

ఛాంబర్ నాదే, టేబుల్ నాదే, మాటలు మాత్రం నావి కాదని బరితెగించి మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ తాజాగా మంత్రి ఉషశ్రీ చరణ్ తన ఇంట్లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే విషయంలో జాబితాలు పరిశీలిస్తున్న సందర్భంగా వచ్చిన ఓ వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ కావడంతో టిడిపి నేతలు కూడా స్పందించి మంత్రి బాధ్యత వహించాలని





డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉషశ్రీ చరణ్ మీడియాతో మాట్లాడుతూ టేబుల్ నాదే ఛాంబర్ నాదే కానీ మాటలు మాత్రం కాదని మాట్లాడటం వైసిపి మంత్రులకే సాధ్యమవుతుందని ఉమామహేశ్వర నాయుడు ఎద్దేవా చేశారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ముఖ్యమంత్రి ఉషశ్రీ చరణ్‌ను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని లేకుంటే గవర్నర్ జోక్యం చేసుకుని వెంటనే ఆమెను తొలగించాలని ఉమామహేశ్వర నాయుడు డిమాండ్ చేశారు.

లేకుంటే మంత్రి ఏమైనా ఆత్మలతో మాట్లాడిస్తుందా అనే అనుమానం తమకు కలుగుతుందని ఈ విషయంలో బీసీ మంత్రి అనే విషయం ఎందుకు తీసుకువస్తుందని ఆయన ప్రశ్నించారు. చేసిన అక్రమాలన్నీ కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో మంత్రి ప్రవర్తిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన టీడీపీ నాయకులు



చీమకుర్తి పట్టణం క్రిస్టియన్ పాలెంకు చెందిన పాటిబండ్ల చిరంజీవి మంగళవారం ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకొని పట్టణ టీడీపీ నాయకులు యూనిట్ ఇంచార్జిలు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం పరామర్శించి టీడీపీ తరుపున 50,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సంతమాతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బి. ఎన్. విజయ్ కుమార్ చేతులు మీదగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, తౌన్ పార్టీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు రావిపాటి రాంబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుముల్లా గంగాధరావు, ఉన్నం సుబ్బారావు, శ్రీనివాసరావు, పాటిబండ్ల బిక్షాలు, కర్ల ప్రసాద్, తప్పెట సుబ్బయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



మంత్రాలయం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లోని పట్టభద్రులు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి ఓటు వినియోగించుకోవడం మార్పుకు నిదర్శనమన్నారు. తప్పనిసరిగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు పనిచేసిందని, తప్పనిసరిగా టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం బిల్లులు చెల్లించలేకపోతే చెల్లించడానికి మేం సిద్ధం



మంగళగిరి నగరంలోని టిడ్కో గృహాల్లో ప్రభుత్వ కార్యకలాపాలు నడిచే భవనానికి కరెంటు బిల్లు కట్టని కారణంగా, విద్యుత్ అధికారులు సీలు వేయడంతో నీటి సమస్య ఏర్పడింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడటంపై టీడీపీ మంగళగిరి పట్టణ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గ టిడిపి కార్యాలయం నుండి ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకుని కమిషనర్ శారదా దేవికి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహిస్తున్న భవనానికి కరెంట్ బిల్లు కట్టకపోవడంతో టిడ్కో గృహవాసులకు నీటి కష్టాలు వచ్చాయని ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించని పక్షంలో నారా లోకేష్ తన సొంత ఖర్చులతో ఆ బిల్లులను కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, అలాగే టిడ్కో గృహ సముదాయములో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను లోకేష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయుటకు సిద్ధంగా ఉన్నారని దానికి తగిన అనుమతులను ఇవ్వవాలని అర్జీలో టిడిపి నాయకులు పేర్కొన్నారు. గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, ఊట్ల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన కనకం



మంగళగిరిలో టిడిపి కేంద్ర కార్యాలయం నందు మంగళవారం మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ను నేషనల్ నవ క్రాంతి పార్టీ వ్యవస్థాపకులు కనకం శ్రీనివాసరావు ఇరువురు నేతలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళగిరిలో కనకం శ్రీనివాసరావు మాట్లాడుతూ. చంద్రబాబును కలిసి రాష్ట్ర పరిస్థితులు, రాష్ట్ర రాజధాని పలు అంశాల సమస్యలు, రాష్ట్ర ప్రజల ఇబ్బందులు. రాష్ట్ర బడ్జెట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని చంద్రబాబు నాయుడుని కోరానని తెలిపారు. అదేవిధంగా రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి అవతావకలు జరగకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

## సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి



ఆలూరు: పత్తిని ప్రభుత్వం సీసీఐ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేయాలని తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆలూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురి అవుతున్నా రన్నారు. అకాల వర్షాల వల్ల పత్తి తీవ్రంగా నష్ట పోయారు. శనగలను కూడా రైతు భరోసా కేంద్రాల్లో నామ మాత్రంగా కొనుగోలు చేస్తున్నారన్నారని. పూర్తి స్థాయిలో రైతులు పండించిన శనగలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా చితికిపోయిన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే రైతులకు సేద్యం భారంగా మారి క్రాప్ హాలిడే ప్రకటించే అవకాశం ఉందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేక ఆలూరు ప్రాంతం లో బ్రతుకు దెరువు కోసం రైతులు వలసలు వెళ్తున్నారన్నారు. వేసవి సమీపిస్తుండటం తో త్రాగు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చెప్పట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో కుందనగుర్తి సర్పంచ్ పురుషోత్తం, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ వెంకటేష్, టీడీపీ నాయకులు జిలాని, తెలుగు యువత నాయకులు ఉరుకుందు, ఈరన్న, పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## జగన్ ఆరాటంతో పేదలకు ఇక్కట్లు

సీఎం జగన్ ఏది చేసినా, ఆ పని ఇంతకుముందు ఎవరూ చేయలేదు అన్నంత బిల్డప్ ఇస్తారు. అందుకోసం ఆయన చేసే ఆర్భాటం, ప్రకటనల రూపంలో కోట్లకు ప్రజాధనం వృధా చేయటం ఆయనకు బాగా అలవాటు. అందులో పేదలకు ఇళ్ళ పథకం ఉదాహరణగా పేర్కొనాలి. తాను ప్రారంభించిన పథకం పూర్తి కావడానికి ఎంతమందినైనా ఇబ్బంది పెడతారు. ఇళ్ల పథకాన్ని ఎలాగైనా పూర్తి చేయాలని మొండి పట్టుదలతో ఉన్న వైసీపీ సర్కార్ పేదలను నానా తిప్పలు పేడుతోంది. ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి లబ్ధిదారులపై అనేక రకాలుగా ఒత్తిళ్లు తెస్తున్నారు. అయినా కదలిక లేకపోవడంతో బెదిరింపుల పర్వానికి తెర తీశారు. ఎన్ని చేసినట్లు కట్టుకోవడానికి పేదలు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వం మరో దురాలోచనకు పథక రచన చేసింది. ఇళ్లు కట్టుకోవడానికి సుముఖత చేయని నిరుపేదల పెన్షన్లు కట్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు ఉంది. ఒకటో తేదీన చాలామందికి పెన్షన్లు అందలేదు. ఇళ్ల అరుగుల ముందు వాలంటీర్ల కోసం నిరీక్షిస్తూ కూర్చున్నారు. సాయంత్రానికి సచివాలయాలకు వెళ్లి ఆరా తీస్తే ఇల్లు కట్టుకోలేని వారి పెన్షన్లు నిలిపివేశారన్న విషయం తెలిసే అవక్కయ్యారు. సెంతున్నర స్థలంలో ప్రభుత్వం ఇచ్చే చాలీచాలని డబ్బులతో ఇల్లు ఎలా కట్టుకోవాలని ఆందోళనకు దిగారు. ఇంటికి, పెన్షన్లకు లింకు పెట్టడం ఏమాత్రం సబబుగా లేదని సచివాలయం సిబ్బందితో మాటల యుద్ధానికి దిగారు. ఇల్లు కట్టుకోకపోతే పట్టాలు తిరిగి చేయమని సచివాలయ సిబ్బంది బెదిరించడం దారుణమని వాపోయారు. ఇంటి నిర్మాణానికి పెన్షన్లు ముడి పెడుతూ ఇలా పేదలను వేధించడం దారుణమనే చెప్పాలి. ఈ విషయం లాల పాకి రాష్ట్రమంతా నిరుపేదల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. ప్రభుత్వమే ఇటువంటి నిర్ణయం తీసుకుందా? లేదా అధికారులు ఇ లా చేస్తున్నారా?అన్నది తెలియక అయోమయంలో పడిపోయారు. మరి అటువంట ప్పుడు ప్రభుత్వం వైపు నుంచి వివరణ ఇచ్చి పేద ప్రజలకు ఉపశమనం కలిగించాలిగా. మరి ప్రభుత్వం మౌనంగా ఎందుకు ఉన్నదన్నది అర్థం కాని విషయం. ఇది ఇలా ఉంటే గడపగడప కార్యక్రమంలో తమ ఇళ్ల వద్దకు వస్తున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ఇళ్ల విషయంలో ప్రజలు నిలదీస్తున్నారు. ఎందుకు సామరస్య పూర్వకంగా సమాధానం చెప్పాల్సిన ప్రజా ప్రతినిధులు ఇళ్ల స్థలాలు నచ్చకపోతే తిరిగి ఇచ్చేయండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే కదా అని ప్రజలు ఊరుకోవటం లేదు తీసుకోండి మళ్లీ ఓట్లు అడగడానికి రారు కదా అంటూ ప్రజలు కూడా ఘాటుగానే సమాధానం చెబుతున్నారు. మీ సమాధానాలు వింటున్నా ఎమ్మెల్యేల మైండ్ బ్లాక్ అవుతున్నట్టు సమాచారం. అంతేకాదు వైసిపి నేతలు తమ అనుచర గణానికి అన్ని అనువుగా ఉన్న స్థలాల ఇప్పించి, తమకు కాని వారికి ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కేటాయించారని ఆక్షేపిస్తున్నారు. దీనికి మాత్రం ఎమ్మెల్యేలు సమాధానం చెప్పలేక ఇబ్బందికర పరిస్థితులు పడుతున్నట్టు తెలుస్తోంది.అక్కడక్కడ కడుతున్న ఇల్లు చాలా నాసిరకంగా ఉంటున్నాయని అప్పుడే విమర్శలు వెలువెత్తుతున్నాయి. పుడితేనే ఇళ్లల్లో అప్పుడే పిచ్చిలోడిపోతున్నాయని తెలుస్తోంది. ఇళ్ల పథకం విషయంలో ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైసీపీ సర్కార్ కు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి కూడా ఎక్కువగా ఉండటంతో జగన్ సర్కార్ ఇరకాటంలో పడిందని ప్రభుత్వ పెద్దలే ఒప్పుకోవడం విశేషంగా చెప్పాలి.

# చావు రాజకీయాలపై కథలల్లడంలో దిట్ట!

మొదటి నుండి చావు రాజకీయాల్లో అత్యంత నేర్పరి,ప్రతిభావంతుడు కూడా జగన్ రెడ్డి. ఆ రాజకీయాల్లో నుంచే ఆయన పార్టీ పుట్టుకొచ్చింది. శవరాజకీయాలు చెయ్యడం జగన్ మించిన రాజకియ నాయకులు లేరు. అవినీతి, అరాచకం, అవకాశ వాదం,హత్యారాజకీయాలు, కుట్రలు.కుతంత్రాలు తప్ప ఎటువంటి ప్రజా సిద్ధాంతం లేకుండా అవినీతి డబ్బుతో పార్టీని.పత్రికను స్థాపించి నిత్యం అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించడానికి వాస్తవాలు వక్రీకరిస్తున్నారు. జగన్ రెడ్డి చావు రాజకీయాల పై కథలల్లడంలో దిట్ట.గతంలో తాత రాజారెడ్డిని చంపింది సతీష్ రెడ్డి అని పెద్ద ఎత్తున ప్రచారం చేసిన జగన్‌రెడ్డి అదే సతీష్ రెడ్డిని తనవైపు మళ్లించుకోన్నారు. తర్వాత తండ్రి రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడానికి ముకేశ్ అంబానీ కారణమని నిందించిన నోటితోనే ఆయనకు సాదర స్వాగతం పలికి అంబానీ అడిగిందే తడవుగా పరిమళ్ నత్వానికి రాజ్యసభ సభ్యత్వం కల్పించారు. సొంత బాబాయిని బాత్రూంలో గొడ్డళ్లతో దారుణంగా నరికి చంపిన కేసులో ప్రతిపక్షం లో ఉండగా సీబీఐ విచారణ జరపాలని జరపాలని కోర్టుకు వెళ్లిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సీబీఐ విచారణ అవసరం లేదని న్యాయస్థానానికి నివేదించారు. విశాఖలో తనపైనే దాడికి తెగబడిన కోడి కత్తి కేసును కూడా ఆయన మర్చిపోయారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాశ్ రెడ్డిని రక్షించడానికి జగన్మోహన్ రెడ్డి చేసిన విశ్వ ప్రయత్నాలు ఫలించలేదు. వివేకా హత్యలో అవినాశ్ రెడ్డి పాత్ర బహిరంగ రహస్యమే. నాలుగేళ్ల క్రితం జరిగిన వివేకా హత్య కేసులో నిందితులు ఎవరో తెలిసినా ఇప్పటి వరకు చర్య తీసుకోకుండా సీబీఐ కూడా మీన మేషాలు లెక్కించింది.ఇప్పుడు అవినాశ్ రెడ్డిపై చర్యలు తీసుకోవడానికి సీబీఐ సిద్ధపడుతుందన్నవిషయం బయటకు పొక్కడంతో ఒక ముస్లిం మహిళతో వివేకానంద రెడ్డికి రెండవ వివాహం జరిగిందని, వారికి ఒక కుమారుడు ఉన్నాడని వంటి విషయాలతో పాటు ఆస్తుల కోసం తలెత్తిన వివాదం వల్లనే వివేకాను ఆయన కుమార్తె, అల్లుడు కలిసి హత్య చేయించారని జగన్ అండ్ కో ప్రచారం మొదలెట్టింది.వివేకా హత్య జరిగినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పాత్ర ఉందని ఆరోపించిన జగన్ అండ్ కో ఇప్పుడు సునీత దంపతులను దోషులుగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారు.అంతే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వివేకా హత్య పై సీబీఐ విచారణ కోలిన జగన్ అండ్ కో ఇప్పుడు సీబీఐ విచారణను కూడా చంద్రబాబు ప్రభావితం చేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు అంటే ఎంత బరితెగించారో అర్థం అవుతుంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్మోహన్ రెడ్డి మొదటి నుంచీ అవినాశ్ రెడ్డి కుటుంబాన్ని రక్షించడానికి తీవ్రంగా ప్రయత్నం చేసిన విషయం ప్రజలందరికీ తెలుసు. అసెంబ్లీ సాక్షిగా కన్నూ నాదే, వేలూ నాదే మా వేలితో మా కన్ను ఎలా పొడుచు కొంటాం అని నంగ నాచి వినయాలు ప్రదర్శించిన జగన్ రెడ్డి ఇప్పుడు డాక్టర్ సునీత కుటుంభానే నిందితులను చెయ్యడం అంటే చావు రాజకీయాల్లో జగన్ రెడ్డి ఎంత నేర్పరో ప్రజలే అర్థం చేసుకోవాలి.ఆ రోజు వివేకా హత్య పై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ జగన్ అండ్ కో నేడు సిబిఐ విచారణలో వెల్లడైన వాస్తవాలనుకూడా తప్పు పడుతున్నారు. కోడికత్తి డ్రామా రక్తి కట్టక పోవడంతో వివేకానంద రెడ్డి హత్యను రాజకీయ లబ్ధిపొందిన ఘనత జగన్ రెడ్డి దే. సొంత బాబాయి హత్య ద్వారా వచ్చిన సానుభూతిని తన రాజకీయ పెట్టుబడిగా మార్చుకొన్నారు. సొంత బాబాయి దారుణంగా హత్య కు గురి అయితే దోషులను శిక్షించాల్సిన స్థానంలో వున్న జగన్ బాధితులనే నిందితులుగా చిత్రించే ప్రయత్నం చెయ్యడం ఎంత క్రూరత్వమో ప్రజలే తెలుసుకోవాలి. వివేకా హత్య విషయంలో సూత్రదారులు లేకుండా పాత్రధారులు వ్యవహరించలేరు. నాడు గ్యాగ్ ఆర్డర్ తేవడం నుంచి నేడు సీబీఐ విచారణ వద్దనడం, సీబీఐ విచారణ తప్పుపట్టడం వరకు వివేకా హత్యకేసులో అన్ని అనుమానాలే. జగన్ స్థానంలో ఎవరున్నాసొంత బాబాయిని హత్యచేసిన వారిని శిక్షించి తీరుతారు.అందుకు సహకరిస్తారు. కానీ జగన్ అందుకు విరుద్ధంగా హంతకులను రక్షించేందుకు,బాధితులనే నిందితులుగా చిత్రించాలని చూస్తున్నారు. ఎదురు దాడితో,అబద్దాలతో ప్రజలను కొంతకాలమే మాయచెయ్యగలరు. ఎల్లకాలం సాధ్యం కాదని జగన్ గుర్తిస్తే మంచిది. సొంత బాబాయి వివేకాను ఎవరు హత్య చేశారో రుజువుచేసి జగన్ తన నిజాయితీని నిరూపించుకోవాల్సి వుంది. ఎమ్మెల్యేగా.మంత్రిగా.ఎంపీ గా పనిచేసిన వివేకానంద రెడ్డిని దారుణంగా హతమార్చిన వారిని బోనులో నిలబెట్టక పోతే రాష్ట్రంలో ఏ పౌరుడి ప్రాణాల కైనా రక్షణ ఉంటుందా? వివేకా హత్య కేసు విచారణ నుంచి ప్రజల కళ్ళు కప్పి ఏ విధంగా అయినా బయట పడాలని చూస్తున్నారు. కానీ వివేకా హత్యకేసులో అన్ని వేళ్ళు తమ వైపే చూపిస్తున్నా నిజాలకు నిలువుపాతరేసి జనాన్ని దగా చేయాలని చూస్తున్నారు. ప్రతి సమస్యను డైవర్షన్ రాజకీయం.ఎదురు దాడి చేస్తున్న జగన్ తన సొంత బాబాయి హత్య విషయం లోను అదే విధంగా తప్పించుకోవాలని చూస్తున్నారు.ఇప్పుడు వివేకానంద రెడ్డి హత్య పై సీబీఐ దూకుడుగా వ్యవహరించడంతో స్కిల్ డెవలప్ మెంట్ ఓ పెద్ద మోసం అని.ఆ పేరుతొ డబ్బులు తినేశారు అని రూ 3,300 కోట్ల స్కామ్ అని ఒకసారి, రూ.335 కోట్లు అని మరొకసారి ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ రెడ్డి రోత పత్రికలో రోత రాతలు రాస్తూ విషం కక్కుతున్నారు. అరెస్టుల పేరుతొ జగన్నాటకం ఆడుతున్నారు.



నీరుకొండ ప్రసాద్







పోర్ట్ బ్లేయర్ మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో, మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ పదవి చేపట్టిన టీడీపీ మహిళా నేత శ్రీమతి ఎస్. సెల్వి

# ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఓటమి భయంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వైసిపి ఉల్లంఘించింది. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారు. ప్రశ్నించిన నేతలపై దాడులు, అక్రమ అరెస్టులు. పట్టభద్రులు ఓటు వేయాల్సిన ఎన్నికల్లో అనర్హులు. నిరక్షరాస్యులతో భోగస్ ఓట్లు. - దేవినేని ఉమామహేశ్వరరావు

## టిడిపి కార్యకర్తలకు ధన్యవాదాలు: కూన



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శాతం ఓట్లు వేయించే విధంగా గ్రామ స్థాయి నుండి యువతను చైతన్య పరిచేలా పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేసిన ఆమదాలవలస నియోజకవర్గంలో గల నాలుగు మండలాల నాయకులకు, వివిధ కార్యవర్గ సభ్యులకు, కార్యకర్తలకు, గ్రామ స్థాయి నాయకులకు, అభిమానులకు, ప్రతిఒక్కరకు. , ముఖ్యంగా యువతకు పేరుపేరున ధన్యవాదములు తెలియజేస్తున్నానని జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.

## దొంగ ఓట్లతో గెలవాలని కుట్ర: పనబాక లక్ష్మి



అధికార పార్టీ దొంగ ఓట్లతో గెలవాలని కుట్ర పన్నిందని మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి విమర్శించారు. నెల్లూరు డీకే డబ్ల్యూ కళాశాలలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ. తిరుపతిలో దొంగ ఓట్ల గురించి ప్రశ్నించినందుకు ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయించడం దారుణమన్నారు. అభివృద్ధి చేయలేదు కాబట్టి దొంగ ఓట్లతో పెద్దలసభను గెలవాలని జగన్ కుట్రపన్నుతున్నారని విమర్శించారు. జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అభివృద్ధి కుంటుపడిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి అన్నారు. వ్యవసాయం రంగంలో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. జగన్ పాలనలో గంజాయి, క్రైమ్‌లో మాత్రమే అభివృద్ధి చెందిదని ఎద్దేవా చేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఘన విజయం సాధిస్తారని ఆకాంక్షించారు. ం

## మాజీ ఎంపిటిసిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా



నంద్యాల జిల్లా మహానంది మండలం బుక్కాపురం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు నాగరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడి, కోలుకోవడంతో మంగళవారం శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని మరియు చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అసత్యాలు చదవలేక గవర్నర్ కూడా అనేకసార్లు ఇబ్బంది పడ్డారు: టిడిపి నాయకులు

ప్రసంగంలో ముఖ్యమంత్రి రంగుల పిచ్చి, పేర్ల పిచ్చి తప్ప మరేం లేదని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. తన చేత ఇన్ని అసత్యాలు పలికించినందుకు గవర్నర్ కూడా ఇంటికి వెళ్లి బాధపడి ఉంటారని వారు ఎద్దేవా చేశారు. వివిధ పథకాలకు సంబంధించి గవర్నర్‌తో ప్రభుత్వం చెప్పించిన లెక్కలన్నీ అంకెల గారెడీనే అని ఆరోపించారు. విభజన చట్టం 10 ఏళ్ల కాల పరిమితి ముగుస్తున్నా. గవర్నర్ ప్రసంగంలో దానిపై ప్రస్తావన లేదని ఆక్షేపించారు. ఈ ఎన్నికల కాలానికి పోలవరం పూర్తి కాదనే అసమర్థతను ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో చెప్పించారని విమర్శించారు. అసత్యాలు చదవలేక అనేక సార్లు గవర్నర్ కూడా ఇబ్బందిపడ్డారన్నారు. వాస్తవాలకు విరుద్ధంగా గవర్నర్ ప్రసంగం సాగిందనన్నారు. పోలవరం, అమరావతి అంశాలపై ప్రస్తావనే లేదని టీడీపీ ఎమ్మెల్యేలు విమర్శించారు.

## టీడీపీ శ్రేణుల పనితీరు భేష్: దినేష్



మండలి ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నాయకులు.కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేశారని, వారి పనితీరు అమోఘంగా ఉందని నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. నేతలు, కార్యకర్తలతో మంగళవారం ఆయన నెల్లూరులోని స్వగృహంలో సమీక్షించారు. ప్రభుత్వంపై నిరసన తెలియచేసిన పట్టభద్రులు. ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆస్కార్ అవార్డు గెలుచుకున్న కీరవాణి, చంద్రబోస్‌లకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెముకుల కృష్ణచైతన్య, ఇంతా మల్లారెడ్డి, వీరేంద్ర, కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, ధారా విజయబాబు, పంది శ్రీనివాసులు, సూరిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ప్రజలకు అవస్థలు: ఆదిరెడ్డి వాసు



సీఎం జగన్ పాలనలో ప్రజలంతా నానా అవస్థలు పడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు అన్నారు. మంగళవారం రాజమండ్రిలోని 23వ డివిజన్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని డివిజన్ మాజీ కార్పొరేటర్ యిన్నమూరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయంపై రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీకి పూర్వైభవం తీసుకురావాలి



అచ్చంపేట మండల నాయకులతో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం సమావేశం అయ్యారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. నాయకులకు దిశ దశ నిర్దేశించినారు. పార్టీకి పూర్వైభం తీసుకురావాలన్నారు.
మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మస్తాన్ షరీఫ్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నల్లజాల సదాశివరావు యూనిట్ ఇన్చార్జులు మొక్కపాటి గిరిబాబు పొట్ల శ్రీనివాసరావు వాసిరెడ్డి రవిచంద్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాటం చేస్తాం: నిమ్మల



ప్రజా సమస్యలపై నూటికి నూరుపాళ్లు అసెంబ్లీలో పోరాటం చేస్తామని , ముఖ్యమంత్రి జగన్ పాలనలో ప్రజలకు ఉన్న అసహనం, అసంతృప్తిని చాటి చెప్పే విధంగా అసెంబ్లీని వినియోగించుకుంటామని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. అసెంబ్లీకి సమావేశాలు వెళ్తూ మీడియాతో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ అనేది వైసిపి కార్యాలయం కాదన్నారు. గత నాలుగు సంవత్సరాలలో వైసిపి కార్యాలయంగా మార్చేశారన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలను ఈ నాలుగేళ్ల కాలంలో జగన్ చేసిన అక్రమాలు, అన్యాయాలపై ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. జగన్ పాలనలో నిత్యావసర సరుకులు ఆకాశన్నాంటాయి, ఇక పన్నులు వేసే పేదవాడి నడ్డివిరిస్తున్న ప్రభుత్వ చర్యలపై తప్పకుండా అసెంబ్లీలో ప్రశ్నిస్తామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం చేసే పరిస్థితి లేదన్నారు. పూర్తి సంక్షోభంలో వ్యవసాయం రంగం ఉందన్నారు. వాటిపై కచ్చితంగా ప్రభుత్వం సమాధానమివ్వాల్సిందే అన్నారు. ఉద్యోగాల పేరిట యువతను మోసం చేయడం, జాబ్ క్యాలెండర్ అంటూ మోసం చేసే విధానాన్ని , జేట్యాక్స్, లిక్కర్ గాని,ఇసుక, మైనింగ్, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అండమాన్ నికోబార్ దీవుల్లోని పోర్టుబ్లెయిర్ మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో బీజేపీ టీడీపీ కూటమి విజయం సాధించడం హర్షణీయం. ఛైర్‌పర్సన్‌గా ఎన్నికైన టీడీపీకి చెందిన సెల్వికి అభినందనలు.

– జేపీ నడ్డా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు



# 'భోపాల్' బాధితులకు అదనపు పరిహారం లేదు

## గ్యాస్ దుర్ఘటనపై కేంద్రానికి సుప్రీంలోఎదురుదెబ్బ



1984 భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు సంబంధించి యూనియన్ కార్బైడ్ నుంచి మరింత నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. మూడువేల మందికి పైగా మరణించిన గ్యాస్ లీక్ ప్రపంచంలోని పారిశ్రామిక విపత్తుల్లో ప్రధానమైనది. గ్యాస్ లీక్ బాధితులకు అదనంగా 7.844 కోట్ల రూపాయలు చెల్లించాల్సిందిగా యూనియన్ కార్బైడ్ సంస్థ వారసులను ఆదేశించాలని, కేసును మళ్లీ తెరవాలని కేంద్రం కోరింది. 1989లో సెటిల్మెంట్ సమయంలో మానవ జీవితాలకు, పర్యావరణానికి నిజమైన నష్టం అపారతను సరిగ్గా అంచనా వేయలేమని వాదించింది. ఈ పిటిషన్‌ను తిరస్కరించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం, కేవలం మోసం కారణంగా సెటిల్‌మెంట్‌ను పక్కన పెట్టవచ్చని, ఈ అంశంపై కేంద్రం వాదించలేదని పేర్కొంది. రెండు దశాబ్దాల తర్వాత ఈ అంశాన్ని లేవనెత్తడానికి కేంద్రం ఎలాంటి హేతుబద్ధతను అందించలేదని కోర్టు పేర్కొంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న 50 కోట్ల రూపాయల మొత్తాన్ని పెండింగ్‌లో ఉన్న పరిహారం క్లెయిమ్‌లను క్లియర్ చేయడానికి ఉపయోగించాలని ఆదేశించింది. 'రెండు దశాబ్దాల తర్వాత ఈ సమస్యను లేవనెత్తడానికి ఎటువంటి హేతుబద్ధత అందించనందుకు యూనియన్ ఆఫ్ ఇండియా పట్ల మేము సంతృప్తి చెందలేదు. క్యూరేటివ్ పిటిషన్లను స్వీకరించలేమని మేము అభిప్రాయపడుతున్నా'మని బెంచ్ పేర్కొంది. దీన్ని మళ్లీ తెరిస్తే అది పండోర పెట్టెను తెరవవచ్చునని, హక్కుదారులకు హానికరంగా ఉంటుందని అది పేర్కొంది. సంజయ్ కిషన్ కౌల్ నేతృత్వంలోని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ జేకే మహేశ్వర్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ పిటిషన్‌పై జనవరి 12న తీర్పు రిజర్వ్ చేసింది. సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే తరపున యూనియన్ కార్బైడ్ వారసుల సంస్థలు, 1989 నుంచి రూపాయి విలువ క్షీణించడం, ఇప్పుడు పరిహారం "టాప్ అప్" కోరడానికి కారణం కాదని కోర్టుకు తెలిపారు. ఇది సరిపోదని సెటిల్‌మెంట్ సమయంలో కేంద్రం ఎప్పుడూ సూచించలేదని సంస్థలు తెలిపాయి. యూనియన్ కార్బైడ్ 1989లో సెటిల్‌మెంట్ కింద 715 కోట్ల రూపాయల విలువైన పరిహారం చెల్లించింది.

## వందే భారత్ నడిపిన ఆసియా తొలి మహిళా లోకో పైలట్ సురేఖ



ఆసియాలో తొలి మహిళా లోకో పైలట్ సురేఖ యాదవ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడుపుతున్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన సెమీ-హై స్పీడ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును నడిపిన తొలి మహిళగా నిలిచిన ఆసియా తొలి మహిళా లోకో పైలట్ సురేఖ యాదవ్ కొత్త రికార్డు సృష్టించారని సెంట్రల్ రైల్వే తెలిపింది. సోమవారం ముంబై లోని షోలాపూర్ స్టేషన్, ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ మధ్య సెమీ హై స్పీడ్ రైలును ఆమె పైలట్ చేశారు. సోమవారం షోలాపూర్ స్టేషన్ నుంచి సరైన సమయానికి బయలుదేరి, షెడ్యూల్ రావడానికి ఐదు నిమిషాల ముందు సీఎస్ఎంటీకి చేరుకుంది. 450-కిమీ కంటే ఎక్కువ దూరం ప్రయాణించిన తరువాత, సీఎస్ఎంటీ వద్ద ప్లాట్‌ఫారమ్ నంబర్ 8 వద్ద యాదవ్‌ను సత్కరించినట్లు సెంట్రల్ రైల్వే తెలిపింది. "వందే భారత్ - నారీ శక్తి ద్వారా ఆధారితమైనది. సురేఖ యాదవ్, వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదటి మహిళా లోకో పైలట్" అని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ట్వీట్ చేశారు.

## ఏపిపిఎస్సీ స్కామ్‌పై అరుగురు ఎస్ఐల అరెస్టు

అరుణాచల్ ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) పేపర్ లీక్ స్కామ్‌లో పాత్ర పోషించినందుకు అరుణాచల్ పోలీసులు మంగళ వారం మేఘాలయలోని షిల్లాంగ్‌లో గల పోలీసు అకాడమీకి చెందిన ఆరుగురు సబ్-ఇన్‌స్పెక్టర్లను అరెస్టు చేశారు. అరెస్టయిన అరుగురు సబ్-ఇన్‌స్పెక్టర్లు అరెస్ట్ తర్వాత వారిని సర్వీసు నుంచి తొలగించారు. ఇటానగర్‌లోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం నుంచి మార్చి 3 నాటి ఉత్తర్వులను అనుసరించి ఆరుగురు క్యాడెట్ సబ్-ఇన్‌స్పెక్టర్ల తొలగింపును ప్రకటించారు, అక్కడ ఆరోపణలు ఎదుర్కొంటున్న క్యాడెట్ సబ్-ఇన్‌స్పెక్టర్ల చర్యలని స్పష్టంగా పేర్కొన్నాయి.

# గందరగోళాల మధ్య ఉభయ సభలు వాయిదా

రాహుల్‌గాంధీపై బీజేపీ దూకుడు పెంచిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, భారత ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఒక సభ్యుడు విదేశాలకు వెళ్లి మాట్లాడుతుంటే పార్లమెంటు చూస్తూ కూర్చోదని అన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య వాగ్వాదం రెండోరోజు కూడా కొనసాగడంతో లోక్‌సభ, రాజ్యసభలు సమావేశమైన వెంటనే వాయిదా పడ్డాయి. వయనాడ్ ఎంపీ లండన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో తన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీలు నిప్పులు చెరుగుతున్నారు. అందులో భారతదేశ సంస్థలు దాడికి గురవుతున్నాయని, భారత ప్రజాస్వామ్యంలో పెద్ద భాగం రద్దయిందని అన్నారు. రాహుల్ క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది. మంగళవారం ఉదయం పార్లమెంట్‌లో అధికార పార్టీ వ్యూహాన్ని చక్కదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, అనురాగ్ ఠాకూర్, పీయూష్ గోయల్, నితిన్ గడ్కరీ, కిరణ్ రిజిజు హాజరయ్యారు."మేము నిశ్శబ్దంగా కూర్చుని ప్రతిదీ చూడలేము. సభలో ఒక సభ్యుడు విదేశాలకు వెళ్లి భారతదేశ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మాట్లాడు తున్నాడు. కొన్ని పార్టీలు కూడా అతనికి మద్దతు ఇవ్వడం నన్ను ఆశ్చర్యపరిచింది. ఒక సీనియర్ ఎంపీ ఎలా ప్రయత్నించారో విమర్శించాలని నేను అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. విదేశీ భూమిపై పార్లమెంటు పరువు తీయకండి" అని కాంగ్రెస్ సభ్యుల నిరసన మధ్య గోయల్ రాజ్యసభలో అన్నారు. రాహుల్‌పై అధికార పార్టీ మొత్తం దాడిలో చేరి, కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లను రెచ్చగొట్టారు. మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని ఆయన చెబుతున్నారని, 1984లో వేలాది మంది సిక్కులు హత్యకు గురైనప్పుడు ఏం జరిగింది? సోనియా గాంధీ, రాహుల్ గాంధీ బాధ్యులను రక్షించారని ఆయన ఆరోపించారు. ఏ సభ్యుడూ మరో సభలోని సభ్యునిపై ఆరోపణలు చేయరాదని ఛైర్ తీర్పు ఇచ్చినప్పుడు కాంగ్రెస్ సభ్యుడు ఉదాహరణలను ఉదహరించారు. క్షమాపణ చెప్పే ప్రశ్నే లేదని లోక్‌సభలో కాంగ్రెస్ ఉపనేత మాణికం ఠాగూర్ అన్నారు.

## టాప్ 50 కాలుష్య నగరాల్లో 39 భారతలోనే!

స్విస్ సంస్థ ఐక్యు ఎయిర్ నివేదిక ప్రకారం, ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో 39 నగరాలు టాప్ 50లో ఉన్నాయి. అయితే, 2022లో భారతదేశం ఎనిమిదో అత్యంత కలుషితమైన దేశానికి పడిపోయింది. భారతదేశంలో వాయు కాలుష్యం ఆర్థిక వ్యయం 150 బిలియన్లుగా అంచనా వేయబడింది.

## దుర్గం చెరువు వంతెనపై పార్కింగ్‌కు రూ.2వేలు జరిమానా

హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జికి వచ్చే సందర్శకులు ముఖ్యంగా సూర్యాస్తమయం తర్వాత వంతెనపై వాహనాలను పార్కింగ్ చేయరాదని అధికారులు హెచ్చరించారు. అధికారులు పదే పదే హెచ్చరించినా పట్టించుకోకుండా చాలా మంది తమ వాహనాలను నిలిపి ఉంచడం వల్ల తమకు, ఇతరులకు ప్రమాదం వాటిల్లుతోంది. 200 నుంచి రూ.2000 వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించిన పోలీసులు ప్రత్యేక కెమెరాలను ఏర్పాటు చేశారు.

# వలస కార్మికులపై దాడి కేసులో నలుగురు అరెస్టు

తమిళనాడులోని కోయంబత్తూరు నగరంలో వలస కార్మికులపై దాడికి పాల్పడినందుకు హిందూ మున్నాని సంస్థకు చెందిన ఇద్దరు సహా నలుగురిని అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి ఇక్కడి మహాలియమ్మన్ ఆలయం సమీపంలో వలస కార్మికులపై దాడి చేసిన తర్వాత సోమవారం అరెస్టులు జరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొత్తం నలుగురిలో ఇద్దరు మద్యం మత్తులో ఉన్నట్లు తేలింది. కోయంబత్తూరు పోలీసు కమిషనర్ వి బాలకృష్ణన్ కోయంబత్తూరులో విలేకరులతో 'మార్చి 12న వలస కార్మికులపై దాడి చేసినందుకు హిందూ మున్నాని సంస్థకు చెందిన ఇద్దరు యువకులు సహా నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని, నిందితులందరూ మద్యం మత్తులో ఉన్నారని చెప్పారు.

## పోలీసులను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌లుగా అనుమతించే ఉత్తర్వులు రద్దు

2013-14లో జారీ చేసిన రెండు ప్రభుత్వ ఉత్తర్వులు, సాధారణ నేరస్థులకు బాండ్లను అమలు చేయడానికి ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ల అధికారాలను ఉపయోగించేందుకు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌లకు అధికారం కల్పిస్తూ రాజ్యాంగ విరుద్ధమని మద్రాస్ హైకోర్టు తీర్పు చెప్పింది. ఈ ఉత్తర్వులు ఏకపక్షంగా ఉన్నాయని, రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రాన్ని ఉల్లంఘిస్తున్నాయని కోర్టు పేర్కొంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

దేశ సార్వభౌమాధికార పరిరక్షణకు సైన్యాన్ని మహా ఉక్కు కుడ్యంగా తీర్చుదిద్దుతాం. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేలా మద్దతివ్వండి. దేశ సైనిక బలగాలను ఆధునికీకరించి అత్యంత బలోపేతం చేస్తాం. - షీ జిన్‌పింగ్, చైనా అధ్యక్షుడు



# మూడు దేశాల అణు జలాంతర్గామి ఒప్పందం

**అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా ల్యాండ్‌మార్క్ అగ్రిమెంట్**

శాన్ డియాగో - ఆస్ట్రేలియా, బ్రిటన్‌లతో అటాక్ సబ్‌మెరైన్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ఆవిష్కరించారు. ఆస్ట్రేలియా, బ్రిటన్ నాయకులతో కలిసి అణుశక్తితో నడిచే దాడి జలాంతర్గాముల అభివృద్ధి చేయడానికి, మోహరించడానికి ప్రణాళికలు బైడెన్ ప్రకటించారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో చైనా సైనిక విస్తరణను ఎదుర్కోవడానికి అధ్యక్షుడు బైడెన్ సోమవారం వేగంగా అడుగులు వేశారు. బీజింగ్‌తో తీవ్ర ఉద్రిక్తత సమయంలో చైనాను ఎదుర్కోవడానికి నావికా భాగస్వామ్యాన్ని క్లిష్టమైన మార్గంగా బైడెన్, ఇతర రెండు దేశాల నాయకులు అభివర్ణించారు. ఇది మిత్రదేశాల మధ్య 'అణు సారథ్యం'ని సృష్టిస్తుందని అమెరికన్ అధికారులు తెలిపారు. 'ఈ ప్రాంతంలోని దేశాల అపారమైన ప్రయోజనం కోసం దశాబ్దాలుగా ఇండో-పసిఫిక్‌లో స్థిరత్వాన్ని అమెరికా



కాపాడిం'దని బైడెన్ అన్నారు. సొంత భద్రత, శ్రేయస్సును ప్రజాస్వామ్యాలు ఎలా అందించగలవో తాము మళ్లీ చూపుతున్నామని, ఇదంతా ప్రపంచం కోసమేనని ఆయన చెప్పారు. 63 యేళ్లలో తొలిసారి అమెరికా న్యూక్లియర్ సబ్‌మెరైన్లలో సాంకేతికతను భాగస్వామ్యం చేస్తోందని, దక్షిణాదిలో చైనీస్ ఓడలను ఎదుర్కొనే సామర్థ్యం గల నౌకాదళాలుగా ఎదగగల శక్తిమంతమైన యుద్ధ యంత్రాలను నిర్మించడానికి ఆస్ట్రేలియాను అనుమతిస్తుందని బైడెన్ తెలిపారు. ప్రారంభంలో ఆస్ట్రేలియా మిస్సోరీ వంటి మూడు జలాంతర్గాములను కొనుగోలు చేస్తుంది. చివరికి బ్రిటిష్, అమెరికన్ల సహాయంతో ఆకస అనే కొత్త వెర్షన్‌ను నిర్మిస్తుంది. చైనా పెరుగుతున్న సామర్థ్యాలను ఎదుర్కోవడానికి, వాస్తవిక స్వాతంత్ర్యం ఉన్న ప్రజాస్వామ్య ద్వీపమైన తైవాన్‌పై సంభావ్య సాయుధ సంక్షోభానికి సిద్ధం కావడానికి అమెరికా, మిత్రదేశాల భాగస్వాములతో వ్యూహాత్మక సైనిక ప్రణాళికలో పెట్టుబడి పెట్టడానికి ఈ చర్య సంకేతం. ఉత్తర కొరియా, ఈ ప్రాంతంలో చైనాతో నావికాదళ విన్యాసాలు నిర్వహిస్తున్న రష్యా దూకుడును అరికట్టడానికి జలాంతర్గామి సామర్థ్యాలు కూడా సహాయపడతాయని అమెరికన్ అధికారులు చెబుతున్నారు. న్యూక్లియర్ సబ్‌మెరైన్ ఏర్పాటులో భాగంగా 178 బిలియన్ డాలర్ల నుంచి 245 బిలియన్ డాలర్లు వెచ్చిస్తున్నామని ఆస్ట్రేలియా అధికారులు తెలిపారు.

## ఇమ్రాన్ ఎన్నికల ర్యాలీ

### అరెస్టుకు పోలీసులు సిద్ధం



లాహోర్ - జారీ అయిన అరెస్టు వారెంట్‌ను అమలుచేయడానికి లాహోర్ చేరుకున్న ఇస్లామాబాద్ పోలీసులకు పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై షాక్ ఇచ్చారు. ఇస్లామాబాద్ పోలీసులు సోమవారం లాహోర్ చేరుకున్న సమయంలో వేలాదిమంది మద్దతుదారులతో ర్యాలీకి నాయకత్వం వహించారు. 70 ఏళ్ల మాజీ క్రికెటర్, రాజకీయవేత్త మద్దతుదారులు ఆయన్ని డేటా దర్బార్ మందిరానికి తీసుకువెళు తున్న కాన్వాయ్‌పై గులాబీ రేకులను విసిరారు. అక్కడ అతను తన పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. పెద్ద సంఖ్యలో మహిళలు కూడా ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, తోషాఖానా కేసులో కోర్టుకు హాజరుకాకపోవడంతో పాటు మహిళా మేజిస్ట్రేట్‌ను బెదిరించినందుకు రెండు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ అయిన తర్వాత ఆయన్ని అరెస్టు చేయడానికి ఇస్లామాబాద్ పోలీసులు ప్రత్యేక హెలికాప్టర్‌లో లాహోర్ చేరుకున్నప్పుడు ఖాన్ తన జమాన్ పార్క్ నివాసాన్ని విడిచిపెట్టారు.

## సిలికాన్ వ్యాలీ బ్యాంక్ పతనమైనా మా బ్యాంకింగ్ వ్యవస్థ భద్రం




వాషింగ్టన్- సిలికాన్ వ్యాలీ బ్యాంక్ పతనమైనా అమెరికన్ బ్యాంకింగ్ వ్యవస్థపై ఎటువంటి ప్రభావం ఉండదని అధ్యక్షుడు జో బైడెన్ సోమవారం ప్రకటించారు. అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థ 'సురక్షితమైనద'దని, దేశ ఆర్థిక స్థిరత్వం గురించి ఆందోళనలు లేవనెత్తిన బ్యాంకు వైఫల్యాల తర్వాత కఠినమైన బ్యాంకు నియంత్రణలను అమలుచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత వారం సిలికాన్ వ్యాలీ బ్యాంక్ మూసివేసిన తరువాత ఆర్థిక వ్యవస్థ పటిష్టత, స్పిల్‌ఓవర్ ప్రభావాలను పరిమితం చేసే ప్రణాళికపై అమెరికా బ్యాంక్ రెగ్యులేటర్లు వారాంతంలో సమీక్షించారు. 'మన బ్యాంకింగ్ వ్యవస్థ సురక్షితంగా ఉందని అమెరికన్లు హామీ ఇవ్వగలరు. మీ డిపాజిట్లు సురక్షితంగా ఉన్నా'యని వైట్‌హౌస్‌లోని రూజ్‌వెల్ట్ రూమ్ నుంచి బైడెన్ చెప్పారు.

## జి-20 శిఖరాగ్రానికి పుతిన్?



మాస్కో - రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సెప్టెంబర్‌లో భారత్‌లో జరిగే జి-20 సదస్సుకు హాజరుకావచ్చని, అయితే ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని రష్యా అధికార ప్రతినిధి సోమవారం తెలిపారు.సెప్టెంబరులో భారతదేశంలో జరిగే శిఖరాగ్ర సమావేశంలో పుతిన్ పాల్గొనడాన్ని పరిశీలిస్తున్నారా అని అడిగినప్పుడు, 'దీనిని తోసిపుచ్చలే'మని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ చెప్పారు. 'కానీ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలే'దని పెస్కోవ్ ప్రభుత్వ నిర్వహణలోని టాస్ వార్తా సంస్థ తెలిపింది. రష్యా జి-20 ఫార్మాట్‌లో పూర్తి భాగస్వామ్యాన్ని కొనసాగిస్తోందని, దాన్ని తాము కొనసాగించాలనుకుంటున్నా'మని పెస్కోవ్ చెప్పారు. గతేడాది ఇండోనేషియాలోని బాలిలో జరిగిన జి-20 లీడర్స్ ఫోరమ్‌లో రష్యా ప్రతినిధి బృందానికి విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ నేతృత్వం వహించారు. 2020 మరియు 2021లో పుతిన్ వీడియో లింక్ ద్వారా జి-20 శిఖరాగ్ర సమావేశాలకు హాజరయ్యారు. ఈసారి న్యూఢిల్లీలో సెప్టెంబర్ 9, 10 తేదీల్లో జి-20 లీడర్స్ సమ్మిట్ జరగనుంది. ఈ సమూహంలో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యూకే, యుఎస్, యూరోపియన్ దేశాలున్నాయి. ఈ నెల ప్రారంభంలో న్యూఢిల్లీలో జరిగిన జి20 విదేశాంగ మంత్రుల రెండు రోజుల సమావేశానికి విదేశాంగ మంత్రి లావ్‌రోవ్ హాజరయ్యారు..

## చరిత్రకు ట్రంప్ జవాబుదారి: యుఎస్ మాజీ వైస్

వాషింగ్టన్ - 2021 జనవరి 6న అమెరికా కాపిటల్‌లో జరిగిన అల్లర్లలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాత్రపై మాజీ వైస్ ప్రెసిడెంట్ మైక్ పెన్స్ శనివారం తీవ్రంగా విమర్శించారు. వచ్చే ఏడాది ఎన్నికల్లో రిపబ్లికన్ నామినేషన్‌పై పోటీకి సిద్ధమవుతున్న ఇద్దరు వ్యక్తుల మధ్య విభేదాలు పెరిగాయి. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు హాజరైన వార్షిక వైట్-టై గ్రిడిరోన్ డిన్నర్‌లో చేసిన వ్యాఖ్యల్లో అప్పటి అధ్యక్షుడు ట్రంప్ తప్పేనని పెన్స్ అన్నారు. 'ఎన్నికలను రద్దు చేసే హక్కు నాకు లేదు. ట్రంప్ నిర్లక్ష్యపు మాటలు ఆ రోజు నా కుటుంబాన్ని, కాపిటల్‌లోని ప్రతి ఒక్కరినీ ప్రమాదంలో పడేశాయి. చరిత్ర డోనాల్డ్ ట్రంప్‌ను జవాబుదారీగా ఉంచుతుందని నాకు తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు.
ఒకప్పుడు విశ్వాసపాత్రుడైన లెఫ్టినెంట్ నుంచి పెరిగిన దూరాన్ని పెన్స్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. అమెరికా అధ్యక్ష పదవికి పోటీపడేందుకు సిద్ధపడుతున్నప్పటికీ ఇంకా తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించలేదు. ట్రంప్ ఇప్పటికే తన ప్రకటించారు.

## జనాభా లెక్కల బృందంపై మిలిటెంట్లు దాడి

పెషావర్ - పాకిస్థానీ ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో జనాభా గణన బృందాన్ని రక్షించడానికి మోహరించిన పోలీసు వ్యాన్‌పై గుర్తుతెలియని ఉగ్రవాదులు సోమవారం దాడి చేయడంతో ఒక భద్రతా అధికారి మరణించగా నలుగురు గాయపడ్డారు. ఇది వారంలోపు ప్రావిన్స్‌లో రెండవ దాడి. ప్రావిన్స్‌లోని ట్యాంక్ జిల్లాలోని కోట్ అజామ్ ప్రాంతంలో జనాభా గణన బృందంతో విధులు నిర్వహిస్తున్న పోలీసు మొబైల్ బృందంపై సాయుధ ఉగ్రవాదులు కాల్పులు జరిపారని పోలీసు అధికారి తెలిపారు. కాల్పుల అనంతరం ఉగ్రవాదులు అక్కడి నుంచి పారిపోయారు. ఆ తర్వాత పోలీసులు ఆ ప్రాంతాన్ని సీల్‌చేసి, వారిని పట్టుకునేందుకు భారీ కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించారు. గాయపడిన పోలీసు అధికారులను సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో చేర్చారు. ప్రావిన్స్‌లో జనాభా గణన బృందంపై ఇటువంటి దాడి జరగడం ఇది రెండోది. మార్చి 8న ప్రావిన్స్‌లోని దేరా ఇస్మాయిల్ జిల్లాలో జనాభా గణన బృందానికి రక్షణ కల్పించేందుకు మోహరించిన పోలీసు వ్యాన్‌పై గుర్తుతెలియని ఉగ్రవాదులు దాడి చేయడంతపెన్స్: జనవరి 6న ట్రంప్ నా కుటుంబాన్ని ప్రమాదంలోకి నెట్టారు

చైతన్యరథం
https://www.telugudesam.org/

సినీరంగంలో నిలదొక్కుకోవడం ఒక అమ్మాయికెంత కష్టమో నాకు తెలుసు. అలాంటిది ఇంకో అమ్మాయికి అవకాశం ఇవ్వకుండా ఉండగలనా? ఈ సినిమాను ఇద్దరు మహిళల విజయంగా చెబుతా

– గునీత్ మోంగా (ది ఎలిఫెంట్ విస్పరర్స్ సినిమా నిర్మాత)



ఆస్కార్ గెలిచిన తొలి ఇండియన్ షార్ట్ ఫిల్మ్‌గా 'ద ఎలిఫెంట్ విస్పరర్స్'



# వీరి విజయమే..

# ది ఎలిఫెంట్ విస్పరర్స్

'ద ఎలిఫెంట్ విస్పరర్స్'.. ఈ సినిమాకి కోట్లకు కోట్ల బడ్జెట్ లేదు.. భారీ తారాగణం కూడా లేదు. సినిమాలో కనిపించేది రెండు అనాథ ఏనుగు పిల్లలు, వాటిని ఆదరించిన దంపతులు.. ఈ సినిమాని చిత్రీకరించింది మాత్రం 450 గంటల ఫుటేజీ! కానీ కథ ఉండేది మాత్రం 42 నిమిషాలే. సినిమా చిన్నదే అయినా పెద్ద అవార్డుని ఒడిసిపట్టింది. ప్రపంచ సినీ ప్రేమికులని తనవైపు తిప్పుకొని, విశ్వ వేదికపై ఆస్కార్ అవార్డుని సొంతం చేసుకున్న ఈ చిత్రం విజయం వెనుక ఉన్నది ఇద్దరు మహిళలు. వారే ఊటీకి చెందిన చిత్ర దర్శకురాలు కార్తికి గోన్‌సాల్వెస్, ఢిల్లీకి చెందిన పంజాబీ అమ్మాయి నిర్మాత గునీత్ మోంగా.



## ఈ సినిమా స్టోరీకి తొలిఅడుగు ఆ సంఘటన

అయిదేళ్ల క్రితం.. ఇంటికి వెళుతున్నప్పుడు ఓ వ్యక్తి ఏనుగు పిల్లతో వెళ్లడం గమనించిన కార్తికిని వాళ్లిద్దరి అనుబంధం ఆశ్చర్యపరిచింది. అతనితో మాట కలిపితే తప్పిపోయిన ఏనుగు పిల్లను ఆయన చేరదీసిన విధానం చెప్పారు. ఆ సంఘటన కార్తికి కెరియర్‌ను మలుపు తిప్పింది. 'ద ఎలిఫెంట్ విస్పరర్స్' తీసేలా ప్రేరేపించింది. 'నా సినిమాలోని బొమన్, బెల్లీ ఇద్దరూ ఆ ఏనుగు పిల్లలను నిజంగా పెంచుతున్నవాళ్లే. వాళ్ల అనుబంధమే కథగా తీశా. దాన్ని హడావుడి కథగా ముగించడం ఇష్టం లేదు. భావోద్వేగాలను చూపించాలి. కెమెరా లేదన్న భావన కలిగించినప్పుడే అది సాధ్యం. దానికోసం నేను ముందు 18 నెలలు వాళ్లతో అనుబంధం పెంచుకున్నా. మిగతా సమయమంతా ఏనుగులు. వాళ్ల మధ్య సహజ సాన్నిహిత్యాన్ని చిత్రీకరించాం. అందుకే 450 గంటల ఫుటేజీ వచ్చింది. ఈ సమయంలోనే బొమన్, బెల్లీ పెళ్లి చేసుకున్నారు. అలా కట్టునాయకన్ తెగ సంస్కృతినీ తెలియజేసే అవకాశం వచ్చింది. మొత్తం అటవీ ప్రాంతం కదా.. కొన్ని అపాయాలూ తప్పలేదు. అయినా అవన్నీ అందమైన అనుభవాలే' అనే 36 ఏళ్ల కార్తికి మొదటి సినిమాకే ఆస్కార్ అవార్డు పొందారు. తన కథ మానవ జీవనంలో ప్రకృతి ఆవశ్యకతపై కొందరిలోనైనా అవగాహన కలిగిస్తే చాలంటారు. ప్రస్తుతం ఈ డాక్యుమెంటరీ ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.



## మహిళల గొంతుక అవ్వాలనుకున్నా...



'మహిళలు, గిరిజన తెగలు, ప్రకృతి, మూగజీవాల గొంతుక అవ్వాలనుకున్నా, అందుకు నేను ఎంచుకున్న మార్గం ఫొటోగ్రఫీ! ప్రజల్లో మార్పు తేవడానికి నాకు కనిపించిన అత్యంత ప్రభావవంతమైన ఆయుధమిది'. 'నాన్న ఫొటోగ్రాఫర్, అమ్మకేమో మూగజీవులంటే ఇష్టం. బామ్మ పర్యావరణ ప్రేమికురాలు. మమ్మల్నే కాదు.. చుట్టు పక్కల పిల్లల్నీ అడవులు, జంతు ప్రదర్శన శాలలు, పర్వతాల చుట్టూ తిప్పేది. ముగ్గురి అభిరుచులన్నీ నాకబ్బాయి' అని నవ్వేస్తారామె. కార్తికిది ఊటీ. దగ్గర్లోని నీలగిరి జీవావరణ రిజర్వ్‌లోనే పెరగడంతో వన్యజీవులపై అవగాహన, ప్రేమ ఏర్పడ్డాయి. 'మొదట ఫొటోగ్రాఫర్ అవ్వడమే లక్ష్యం. అందుకే విజువల్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ, ఫొటోగ్రఫీ అండ్ ఫిల్మ్ మేకింగ్‌లో పీజీ చేశా. తర్వాత మనసు మాట విని ప్రకృతి, దాని చుట్టూ జీవనంపై దృష్టిపెట్టా' అంటారు.

– చిత్ర దర్శకురాలు కార్తికి

## 50 మంది అత్యుత్తమ మహిళల్లో ఒకరిగా..!



'చిన్నదాన్ని, సినిమా నేపథ్యం లేదు. సీరియస్‌గా ఎలా తీసుకుంటారు? కానీ ప్రయత్నిస్తూ వెళ్లడమే నా పని అని బలంగా నమ్మా. కాబట్టే ఒత్తిడి అనిపించలేదు' అనే గునీత్ ప్రపంచంలోనే 12 మంది అత్యుత్తమ నిర్మాతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఓ అమెరికన్ మ్యాగజీన్ సినీ పరిశ్రమలో 50 మంది అత్యుత్తమ మహిళల్లో ఈమె ఒకరని పేర్కొంది. ఇలాంటి పురస్కారాలు, గుర్తింపులెన్నో! నిజానికి 2018లో ఆమె సహనిర్మాతగా ఉన్న పీరియడ్.. ఎండ్ ఆఫ్ సెంటెన్స్'కి ఆస్కార్ దక్కింది. కానీ 'అది టీమ్ విజయం.. నాది కాదు' అని సున్నితంగా తిరస్కరిస్తారామె. అయితే మొత్తమ్మీద ఈ ఏడాది 'ఎలిఫెంట్ విస్పరర్స్'తో ఆస్కార్ కల నెరవేర్చుకున్నారామె.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



దసరా ట్రైలర్‌పై నాని చేసిన ట్వీట్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. 'శ్రీకాంత్‌ను ట్రైలర్ ఎలా మిక్స్ చేశారని అడిగా.. దానికి శ్రీకాంత్ బ్లాస్ అవుద్దన్నా ఈ రోజు' అని చెప్పినట్లు నాని పోస్ట్ చేశాడు. దాంతో ట్రైలర్‌పై ప్రేక్షకుల్లో ఎక్కడలేని అంచనాలు నమోదయ్యాయి.



14

సూర్య 42 టైటిల్‌ను మార్చి 14న రివీల్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట మేకర్స్



## ఒక్క సినిమా కోసం రెండేళ్ల కాల్షీట్లు

అవకాశాలు రాకపోయినా పర్వాలేదు కానీ, గ్లామర్ పాత్రలను మాత్రం చేయనంటే చేయనని నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. 'ఫిదా' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ మలయాళ కుట్టి.. సాయి పల్లవి చేతిలో ఒక్క తమిళ సినిమా తప్పితే మరోటి లేదు. ఇక గతేడాది ఈ బ్యూటీ నుండి విరాటపర్వం, గార్గి వంటి రెండు సినిమాలు రాగా అవి రెండు కమర్షియల్ గా భారీ ఫేయిల్యూర్లుగా మిగిలాయి. ఇవన్నీ పక్కన పెడితే సాయి పల్లవి ఇప్పుడు మరో రిస్క్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఒక సినిమా కోసం ఏకంగా రెండేళ్ల డేట్స్ ఇవ్వడానికి సిద్ధమైందని తెలుస్తుంది. టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన అల్లు అరవింద్.. ఎప్పటినుంచో రామయణం తెరకెక్కించే ప్లాన్‌లో ఉన్నాడు. కాగా ఇందులో సీత పాత్ర కోసం సాయిపల్లవిని సంప్రదించగా.. తను వెంటనే ఓకే చెప్పిందట. అంతేకాకుండా ఈ సినిమా కోసం దాదాపు రెండేళ్ల డేట్స్ కూడా ఇచ్చినట్లు తెలుస్తుంది.



## 'ఆస్కార్' సినిమాలు ఏ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నాయంటే?

లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో 95వ ఆస్కార్ వేడుకలు ఘనంగా జరిగాయి. అవార్డుల ప్రధానోత్సవం ముగిసిందో లేదో.. ఆస్కార్ గెలిచిన సినిమాలు ఏ..ఏ.. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ అవుతున్నాయో అని నెటిజన్‌లు తెగ వెతికేస్తున్నారు. ఏడు అవార్డులను సొంతం చేసుకున్న 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' సోని లివ్‌లో అందుబాటులో ఉంది. నాలుగు అవార్డులు దక్కించుకున్న 'ఆల్ క్వైట్ ఆన్ ది వెస్టర్న్ ఫ్రంట్' సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులో ఉంది. 'ఆర్ఆర్ఆర్' జీ5తో పాటు డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగు, కన్నడ, మలయాళ, తమిళ భాషల్లో ఈ మూవీ స్ట్రీమింగ్‌లో ఉంది. ది ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిం నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులో ఉంది.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా తొలి వన్డే మ్యాచ్ మార్చి 17వ తేదీ నుంచి జరగనుంది.



## ఆటగాడిగా నాపై నాకున్న అంచనాలే నాకెంతో ముఖ్యం

"ఓ ఆటగాడిగా నాపై నాకున్న అంచనాలే నాకెంతో ముఖ్యం. ఇప్పుడు బయటకు వెళ్లి ఒకరిని తప్పని నిరూపించాల్సిన స్థితిలో లేను. మైదానంలో ఉన్నందుకు తగిన న్యాయం చేయాలి. టెస్టు క్రికెట్లో గత పదేళ్లుగా ఆడినట్లు ఇటీవల కాలంలో ఆడలేకపోయా. తిరిగి ఆ ఆటతీరును ప్రదర్శించేందుకే ప్రయత్నించా. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో నాగ్‌పూర్‌లో తొలి ఇన్నింగ్స్ నుంచి ఉత్తమంగానే బ్యాటింగ్ చేశాననుకుంటున్నా" అని ఆస్ట్రేలియాతో నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 186 పరుగులు చేసి 'మ్యాన్ ఆఫ ద మ్యాచ్'గా నిలిచిన విరాట్ తెలిపాడు.

### ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

యూపీ x ఆర్సీబీ
(సా.7.30 నుంచి)

# డబ్ల్యూటీసీ ఫైనల్‌కు భారత్

**ఆస్ట్రేలియాతో చివరి టెస్టు డ్రా.. వరుసగా నాలుగో బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సొంతం**




ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను టీమ్‌ఇండియా వరుసగా నాలుగోసారి కైవసం చేసుకుంది. భారత్, ఆస్ట్రేలియా మధ్య సోమవారం ముగిసిన ఆఖరి టెస్టు 'డ్రా' కాగా.. రోహిత్ సేన 2-1తో ట్రోఫీ చేజిక్కించుకుంది. దీంతో పాటు మ్యాచ్ ఫలితం తేలకముందే టీమ్‌ఇండియా వరుసగా రెండోసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు అర్హత సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 3/0తో చివరి రోజు ఆట కొనసాగించిన ఆస్ట్రేలియా చివరకు 175/2 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ట్రావిస్ హెడ్ (163 బంతుల్లో 90జి 10 ఫోర్లు, 2 సిక్సర్లు), మార్నస్ లబుషేన్ (213 బంతుల్లో 63 నాటౌట్‌బీ 7 ఫోర్లు) రాణించారు. చివరి రోజు కూడా పిచ్ నుంచి బౌలర్లకు ఏమాత్రం సహకారం లభించకపోగా.. బ్యాటర్లు స్వేచ్ఛగా ముందుకు సాగారు. భారత బౌలర్లలో అశ్విన్, అక్షర్ చెరో వికెట్ పడగొట్టారు. ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో నిర్ణీత సమయం కంటే ముందే ఇరుజట్ల కెప్టెన్‌లు 'డ్రా'కు అంగీకరించారు. టెస్టు ఫార్మాట్‌లో మూడేండ్ల తర్వాత సెంచరీ చేసిన రన్‌మెషీన్ విరాట్ కోహ్లీకి 'మ్యాన్ ఆఫ ది మ్యాచ్', సిరీస్‌లో 25 వికెట్లతో పాటు 86 పరుగులు చేసిన స్పిన్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్‌కు 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి. ఇరు జట్ల మధ్య శుక్రవారం నుంచి మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. జూన్ 7 నుంచి ఓవల్ వేదికగా జరుగనున్న ఐసీసీ ప్రతిష్ఠాత్మక సమరంలో ఆస్ట్రేలియాతో టీమ్‌ఇండియా అమీతుమీ తేల్చుకోనుంది.